## విలేకరులు కావలెను

'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు, మండలాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మండల విలేకరులు కావలెను.

98498 39560



Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight

# వజ్ర భారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక








సంపుటి : 5 సంచిక : 48 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: మంగళవారం 17-2-2026 పేజీలు : 12 E-mail:vajrabharathi@gmail.com


## మెత్తబడ్డ ఇరాన్



అమెరికాతో అణు ఒప్పందానికి గ్రీన్‌సిగ్నల్!

స్విట్జర్లాండ్‌లో వెళ్లిన ఇరాన్ విదేశాంగ మంత్రి



మిగతా 2లో

## 2014 నుంచి దేశంలో స్వర్ణయుగం నడుస్తోంది

ఢిల్లీ పోలీసులు 79వ వ్యవస్థాపక దినోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన అమిత్ షా

2014 నుంచి 2026 వరకు దేశ అంతర్గత భద్రతకు స్వర్ణయుగంగా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఢిల్లీ పోలీసులు 79వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

## ఢిల్లీలో ఏవియేషన్ సంస్థను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

ఢిల్లీలో చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్‌ను ప్రారంభించిన నారా లోకేశ్

తన అట్లాంటా పర్యటనలో ఈ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చినట్లు వెల్లడి

దేశ విమానయాన రంగానికి నైపుణ్యవంతులను అందించడమే లక్ష్యం

యువ పైలట్ క్యాడెట్లతో ముచ్చటించిన మంత్రి లోకేశ్



## ఘనంగా ప్రారంభమైన ఇండియా ఏఐ ఎక్స్‌పో!

### ప్రారంభించిన ప్రధాని మోదీ

### పారిశ్రామిక, ఏఐ ప్రముఖుల రాక

### ఏఐ ప్రభావంపై విస్తృత చర్చలు

### సమస్యల పరిష్కారాలపై దృష్టి

### ఐదు రోజుల పాటు ఎక్స్‌పో

### పాల్గొననున్న దేశాధినేతలు

న్యూఢిల్లీ: ఎప్పుడెప్పుడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూసిన ప్రపంచ స్థాయి కృత్రిమ మేధ సదస్సు 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఢిల్లీలోని భారత మండపంలో సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ సదస్సును లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పలు కంపెనీలు, స్టార్టప్‌లు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన కలియదిరిగారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులతో మాటలు కలిపారు. వారి పరిశోధనలు తదితరాలను గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి 20వ తేదీ దాకా జరిగే ఈ ఐదు రోజుల సదస్సులో 600కు పైగా భారీ స్థాయి స్టార్టప్‌లు పాలుపంచుకోనున్నాయి. వాటితో పాటు 13 దేశాలకు చెందిన ఏఐ పెవీలియన్లు తమ ప్రత్యేకతను చాటేందుకు సిద్ధమయ్యాయి.

2లో

# "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?

## అంటూ చంద్రబాబును ఆత్మీయంగా పలకరించిన బిల్ గేట్స్





- అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంపై చర్చించామని వివరణ
- అమరావతి సచివాలయంలో నా విజన్‌ను ఆయనకు వివరించానన్న చంద్రబాబు
- ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తామని ఉద్ఘాటన
- అమరావతి పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతం
- ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించి టెక్నాలజీ వినియోగంపై గేట్స్ ప్రశంసలు
- స్వర్ణాంధ్ర విజన్ 2047పై ప్రజెంటేషన్.. కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చ

1997 నాటి తమ స్నేహాన్ని, హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ ఏర్పాటును గుర్తు చేసుకున్న వైనం

"హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?" అంటూ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆత్మీయంగా పలకరించారు. ఇద్దరు పాత మిత్రుల కలయికతో అమరావతి సచివాలయంలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యంపై చర్చించేందుకు రాష్ట్ర పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన స్వాగతం పలికారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ స్నేహపూర్వకంగా ముందుకు వచ్చి ఆయన్ను పలకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయం చేరుకున్న బిల్ గేట్స్‌కు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్‌లతో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయానికి చేరుకున్న అనంతరం చంద్రబాబు తన మంత్రివర్గ సహచరులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు.సమావేశానికి ముందు సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు.

- మిగతా 2వ పేజీలో



2లో

### ప్రజల నమ్మకమే గెలిచింది..

## మధిరను మోడల్ సిటీగా మారుస్తాం..

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం
- 9095 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఆధిపత్యం
- ఖమ్మం జిల్లాలో ఏకపక్ష గెలుపు
- మధిరను మోడల్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యం : భట్టి



## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటీషన్లపై తీర్పు

- సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీడ్రా నిర్వహించిన కేసు
- అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు
- పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది



## శబరిమల వివాదంపై విస్తృత ధర్మాసనం

- 9 మంది న్యాయమూర్తులతో ఏర్పాటు
- సీజేఐ సూర్యకాంత్ ధర్మాసనం నిర్ణయం
- ఏప్రిల్ 7 నుంచి 22 దాకా తుది విచారణ
- ముస్లిం, పార్శీ మహిళల సంబంధిత పిటిషన్లపైనా ధర్మాసనం విచారణ

# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ నయా రికార్డ్..!

- ఫిబ్రవరి 17 నుంచి హైదరాబాద్‌లో ఘన ప్రారంభం
- TechBio Unleashed థీమ్‌తో గ్లోబల్ చర్చలు
- అంతర్జాతీయ నిపుణుల సమక్షంలో కీలక సెషన్లు
- గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ లక్ష్యం





## ఉత్కంఠగా కరీంనగర్ మేయర్ ఎన్నిక..

- హోటల్లో సమావేశమైన బండి సంజయ్
- కార్పొరేషన్ ఎన్నికల్లో 66కు గాను 30 స్థానాలు గెలుచుకున్న బీజేపీ
- మజ్లిస్, బీఆర్ఎస్, స్వతంత్రులతో కలిపి మేయర్ పీఠం కోసం కాంగ్రెస్ ప్రయత్నాలు
- తాము తటస్థంగా ఉంటామని బీఆర్ఎస్ ప్రకటన

## ఉత్కంఠగా కరీంనగర్ మేయర్ ఎన్నిక..

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఈ రోజు మేయర్, ఛైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా పార్టీలకు స్పష్టమైన మెజార్టీ వచ్చిన చోట ఎన్నిక సాఫీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. హంగ్ ఏర్పడిన చోట మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను దక్కించుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. చిత్రవిచిత్రమైన పొత్తులు కుదుర్చుకుంటున్నాయి. ఏడు కార్పొరేషన్‌లలో కరీంనగర్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ 66 స్థానాలకు గాను బీజేపీ 30, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, మజ్లిస్ 3, ఇతరులు 10 మంది కార్పొరేటర్లుగా గెలిచారు. కార్పొరేషన్‌లో ఎక్స్‌అఫీషియోతో కలిపి సభ్యుల సంఖ్య 69కి చేరగా, మేయర్ పదవికి 35 మంది మద్దతు అవసరం. ఎన్నికల అనంతరం బీజేపీలో కొందరు కార్పొరేటర్లు చేరడంతో, బీజేపీ బలం 34 వరకు చేరుకుంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎక్స్ అఫీషియో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది. అయితే 14 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ కూడా మజ్లిస్, స్వతంత్రులు, బీఆర్ఎస్ పార్టీతో కలిసి మేయర్ పదవిని దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. అయితే, బీఆర్ఎస్ మద్దతు తీసుకోకూడదని పార్టీ రాష్ట్రస్థాయి నేతల నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇలాంటి తరుణంలో బీఆర్ఎస్ కూడా కీలక ప్రకటన చేసింది. మేయర్ ఎన్నికల్లో తాము తటస్థంగా ఉంటామని ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 9 మంది తటస్థంగా ఉంటే, ఓటింగ్‌లో పాల్గొనే సభ్యుల సంఖ్య 59కి తగ్గి, మేజిక్ ఫిగర్ 30గా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా, బండి సంజయ్ కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో పార్టీకి చెందిన కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. మేయర్ ఎన్నిక సమయంలో ఎలా వ్యవహరించాలో ఆయన సూచనలు చేశారు. సమావేశం అనంతరం కార్పొరేటర్లతో కలిపి ఆయన కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకోనున్నారు.

## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది.

ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరఫున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.

## ప్రజల నమ్మకమే గెలిచింది..

## మధిరను మోడల్ సిటీగా మారుస్తాం..

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. "నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్" (రాజకీయాలు పక్కనపెట్టి కేవలం అభివృద్ధి) అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## 2014 నుంచి దేశంలో స్వర్ణయుగం నడుస్తోంది

ఈ కార్యక్రమానికి  అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "2014కి ముందు 3-4 దశాబ్దాలుగా మూడు సమస్యలు మన అంతర్గత భద్రతకు తీవ్రమైన సవాలుగా నిలిచాయి. కాశ్మీర్ ప్రాంతం, మొత్తం ఈశాన్య ప్రాంతం. పదకొండు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు. అయితే ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్, ఈశాన్య, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో హింసను 80 శాతం తగ్గించడంలో మేము విజయం సాధించామని మీకు తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. 2026 మార్చి 31 నాటికి మొత్తం దేశాన్ని మావోయిస్టు హింస నుంచి విముక్తి చేయడంలో విజయం సాధిస్తామని నేను దేశ ప్రజలకు భరోసా ఇవ్వాలనుకుంటున్నాను.." అని అమిత్ అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు కవాతును నిర్వహించారు. ఢిల్లీ పోలీసుల అత్యుత్తమ మార్చింగ్ బృందం, ూబౌూ బృందం, డాగ్ స్క్వాడ్, బ్యాండ్ బృందం, మోటార్ సైకిల్ రైడర్లు,ూజ= యూనిట్లు, అనేక ఇతర ప్రత్యేక బృందాలు సమన్వయంతో కూడిన మార్చ్ పాస్ట్‌ను ప్రదర్శించాయి. ఈ కార్యక్రమాన్ని అమిత్ షా వీక్షించారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ నయా రికార్డ్.!

తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా (దీఱశీూంఱు) 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 17, 18) జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్  ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు'  అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్



ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ (ఖూూ) చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్ట్స్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ & డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047..  2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ & డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు (ఱ×ష్ట్రఱఎ్‌శీతీం) ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

## ఘనంగా ప్రారంభమైన ఇండియా ఏఐ ఎక్స్‌పో!

గ్లోబల్ సౌత్‌లో తొలిసారిగా జరుగుతున్న ఈ సదస్సులో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డసిల్వాతో పాటు 20 మందికి పైగా దేశాధినేతలు, 60కి పైగా దేశాల నుంచి మంత్రులు పాల్గొంటున్నారు. అంతేగాక గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌తో పాటు పలు ఏఐ దిగ్గజ కంపెనీలకు చెందిన 40 మందికి పైగా సీఈఓలు కూడా హాజరై ఈ రంగంలో విస్తరణకు అమలు చేయదలచిన ప్రణాళికలు తదితరాలను ఆహూతులతో పంచుకోనున్నారు.  19వ తేదీన సదస్సును ఉద్దేశించి మోదీ ప్రసంగించనున్నారు. అదే తేదీన మాక్రాన్ కూడా సదస్సులో పాల్గొంటున్నారు. భారత్‌కే గాక ప్రపంచమంతటికీ పలు రంగాలకు సంబంధించిన కీలక సవాళ్లకు ఈ సదస్సు సమర్థమైన పరిష్కారాలు చూపగలదని ప్రధాని విశ్వాసం వెలిబుచ్చారు.  ఇన్నోవేటర్లు, పరిశోధకులు, టెక్ ఔత్సాహికుల నడుమ గడపడం ఎనలేని ఆనందాన్ని ఇచ్చినట్టు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "ఇండియా ఏఐ ఎక్స్‌పోను ప్రారంభించా. ఇంతటి కీలకమైన సదస్సుకు భారత్ ఆతిథ్యమిస్తుండటం హర్షణీయం"అన్నారు. 'గ్లోబల్ ఏఐ గవర్నెన్స్'కు ఈ సదస్సు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందజేస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. అంతకుముందు వేదిక వద్ద జియో ఏఐ ఎకో సిస్టమ్స్ స్టాల్‌ను ప్రధాని ఆసక్తిగా పరిశీలించారు.  ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోకు కేంద్రం భారీస్థాయిలో ఏర్పాట్లు చేసింది. భారత్ మండపంలో 10 వేదికల్లో 70 వేల చదరపు మీటర్లకు పైగా విస్తరించిన ప్రాంతంలో స్టాళ్లు, స్టార్టప్‌లు, ఏఐ వేదికలు కనువిందు చేస్తున్నాయి. సోమవారం ఉదయానికే భారీ సంఖ్యలో తరలివచ్చిన పలు ప్రఖ్యాత ఏఐ సంస్థల సీఈఓలు, పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు తదితరులతో వేదికతో పాటు పరిసరాల్లోని హాల్లన్నీ నిండిపోయాయి.  వారంతా బృందాలుగా ఏర్పడి పలు రంగాల్లో ఏఐ ప్రభావం, దాని మంచిచెడులను గురించి చర్చోపచర్చల్లో మునిగితేలారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు ప్రపంచ స్థాయి దిగ్గజ ఏఐ సంస్థలు, స్టార్టప్లు, విద్యా సంస్థలు, పరిశోధన సంస్థలు, పలు దేశాలకు చెందిన ప్రఖ్యాత ప్రభుత్వ రంగ సంస్థలు ఒకే వేదికపైకి వచ్చి పరస్పరం అనుభవాలు, అభిప్రాయాలను పంచుకోనున్నాయి.  ఏఐ దెబ్బకు పలు రంగాల్లో భారీగా కొనసాగుతున్న కొలువుల కోత మొదలుకుని బాలల భద్రత దాకా భిన్నమైన అంశాలు, సమస్యలపై చర్చలు, పరిష్కార మార్గాల అన్వేషణకు సదస్సు వేదిక కానుంది. 13కు పైగా దేశాలు ఇప్పటికే మండపంలో ప్రత్యేక పెవీలియన్లు ఏర్పాటు చేశాయి.

## మెత్తబడ్డ ఇరాన్

అమెరికా-ఇరాన్ మధ్య ఓ రేంజ్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై అమెరికా దాడి చేయొచ్చని వార్తలు వచ్చాయి. అణు ఒప్పందం చేసుకోకపోతే దాడులు జరుగుతాయని ట్రంప్ పదే పదే వార్నింగ్‌లు ఇస్తూ వచ్చారు. అయితే తొలుత ఇరాన్ మొండికేసింది. ఇప్పుడు ఏమైందో.. ఏమో తెలియదు గానీ మెత్తబడినట్లుగా తెలుస్తోంది. అమెరికాతో అణు చర్చలకు సిద్ధమని ఇరాన్ సంకేతం ఇచ్చింది. దీంతో ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చి స్విట్జర్లాండ్‌లోని జెనీవాకు వెళ్లారు. మంత్రితో పాటు ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం వెళ్లింది. అణు ఒప్పందంపై అమెరికాతో కీలక చర్చలు జరగనున్నాయి. ఇప్పటికే తొలి దశ చర్చలు ఒమన్‌లోని మస్కట్‌లో గతవారం జరిగాయి.  గత డిసెంబర్ 28 నుంచి ఇరాన్‌లో ఉద్రిక్తతలు జరుగుతున్నాయి. ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. దీంతో 30 వేల మంది నిరసనకారులు చనిపోయారు. ఈ నేపథ్యంలో హత్యలు ఆగకపోతే దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇక తాజాగా అణు ఒప్పందం చేసుకోకపోతే కచ్చితంగా చేస్తామని బెదిరించారు.

## శబరిమల వివాదంపై విస్తృత ధర్మాసనం

న్యూఢిల్లీ: శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశానికి సంబంధించిన వివాదంపై 9 మంది న్యాయమూర్తులతో కూడిన విస్తృత రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరపనుంది. శబరిమల ఆలయంలో అన్ని వయసుల మహిళలకూ ప్రవేశం కలిగిస్తూ ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 2018లో తీర్పు వెలువరించడం తెలిసిందే. దాన్ని సవాలు చేస్తూ దాఖలైన 67 పిటిషన్లపై విస్తృత ధర్మాసనం తుది విచారణ జరపనుంది.  ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీ ధర్మాసనం సోమవారం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తుది విచారణకు ఏప్రిల్ 7 నుంచి 22 దాకా రెండు వారాల సమయం కేటాయిస్తున్నట్టు వెల్లడించింది. 2018 నాటి తీర్పును వ్యతిరేకించే పక్షాల వాదనలను ఏప్రిల్ 7 నుంచి 9 వరకు ధర్మాసనం ఆలకించనుంది. ఆ తీర్పును సమర్థించే పక్షాలు ఏప్రిల్ 14 నుంచి 16 దాకా వాదనలు వినిపిస్తాయి.  ఏప్రిల్ 22 నాటికి విచారణను ధర్మాసనం పూర్తి చేయనుంది. మహిళల మతపరమైన స్వేచ్ఛ, ప్రార్థన స్థలాల్లో వారిపై వివక్షకు సంబంధించి ఇప్పటికే దాఖలైన పలు ఇతర పిటిషన్లను కూడా శబరిమల పిటిషన్లతో పాటే విచారిస్తుంది. మసీదులు, దర్గాల్లోకి మహిళల ప్రవేశంపై నిషేధం, పార్శీయేతర పురుషులను పెళ్లాడే పార్శీ మహిళలకు అగ్ని దేవాలయాల్లోకి ప్రవేశంపై నిషేధం, దావూదీ బోహ్రా సామాజిక వర్గంలో మహిళల్లో అంగవిచ్ఛిత్తి ఆచారం తదితరాలు వీటిలో ఉన్నాయి.  ఈ నేపథ్యంలో ఆయా మతాల్లో మహిళలకు మతపరమైన స్వేచ్ఛ, ప్రార్థన స్థలాల్లో వారి ప్రవేశంపై నిషేధం తదితరాలకు సంబంధించిన అంశాలపై కూడా ధర్మాసనం కూలంకషంగా విచారణ జరపనుంది. "ఈ అంశాలకు సంబంధించి ధర్మాసనం లోతుగా విచారణ జరిపి పూర్తి న్యాయం చేకూరుస్తుంది. ఆ మేరకు వాటిపై న్యాయపరంగా ఒక సమగ్ర విధానాన్ని రూపొందిస్తుంది"అని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ప్రార్థన స్థలాల నిర్వాహకులు తమ అభిప్రాయాలు, వాదనలతో మార్చి 14 లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆదేశించింది.

## ఢిల్లీలో ఏవియేషన్ సంస్థను ప్రారంభించిన మంత్రి నారా

ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ దేశ రాజధాని ఢిల్లీలో 'చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్' అనే సంస్థను ప్రారంభించారు. సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్న ఆయన ఈ సంస్థ కార్యకలాపాలను లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగానికి ప్రపంచ స్థాయి నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించడమే లక్ష్యంగా ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో తాను అమెరికాలోని అట్లాంటాలో పర్యటించినప్పుడు ఈ ఏవియేషన్ సర్వీసెస్ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చిందని, అది ఇప్పుడు కార్యరూపం దాల్చిందని లోకేశ్ వివరించారు. దేశ ఏవియేషన్ రంగం ఎదుగుదలకు అవసరమైన ప్రతిభావంతులను అందించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం, ఢిల్లీ విమానాశ్రయం నేపథ్యంలో యువ పైలట్ క్యాడెట్లతో నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పాల్గొన్నట్లు లోకేశ్ తెలిపారు. యువ క్యాడెట్లతో ముచ్చటించడం భారత విమానయాన రంగ భవిష్యత్తుకు అద్దం పట్టిందని, వారితో సంభాషణ అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఆయన తన సంతోషాన్ని పంచుకున్నారు.

# "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్  వంటి వినూత్న విధానాల ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరును చంద్రబాబు ఆయనకు వివరించారు. ముఖ్యంగా, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డులను భద్రపరచడం, ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ అద్భుతంగా ఉన్నాయని బిల్ గేట్స్ ప్రశంసించారు.దతమ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లా కుప్పంలో నడుస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు పనితీరును అడిగి తెలుసుకుని, "దట్స్ నైస్" అంటూ అభినందించారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మెరుగుపరుస్తున్నామని సీఎం చెప్పగా, "గ్రేట్" అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికలో 30 శాతం పచ్చదనం, జల వనరులకు కేటాయించడం బాగుందని, ఇది "గ్రేట్ వర్క్" అని కొనియాడారు.  అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వర్ణాంధ్ర విజన్ 2047'పై బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసినప్పటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, ఆయన సహకారంతో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరిగిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. "నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలిచింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో సంపద సృష్టి జరగాల్సి ఉంది. బిల్ గేట్స్ సహకారంతో వ్యవసాయం, ప్రజారోగ్యం, టెక్నాలజీ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లు వంటి నగరాలను అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. విద్య, వైద్య రంగాల్లో సాంకేతికతను జోడించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. బిల్ గేట్స్ పర్యటన చారిత్రాత్మకమని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని సీఎం అన్నారు.





## గ్రామీణ వైద్యుల హక్కుల కోసం విజయవాడలో మౌన దీక్ష కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి

**విజయవాడ,వజ్రభారతి,ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో,ఫిబ్రవరి, 16:-** విజయవాడలో గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం మౌన దీక్ష చేపట్టారు. ధర్నా చౌక్, గాంధీనగర్‌లో ఫిబ్రవరి 16న గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత కొండి శెట్టి సురేష్ బాబు నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న వైద్యులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వాల నుంచి తగిన గుర్తింపు, రక్షణ, సంక్షేమం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ వైద్యుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. వైద్యుల ప్రధాన డిమాండ్లు గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను తక్షణం అరికట్టాలి. ఆపివేసిన పారామెడికల్ శిక్షణను వెంటనే పునఃప్రారంభించాలి. గ్రామీణ వైద్యులకు ఇళ్ల స్థలాలు, పట్టాలు మంజూరు చేయాలి. జీవో465ను పూర్తి స్థాయిలో అమలు చేయాలి. ప్రభుత్వ జీవనోపాధి పాలసీని అమలు చేయాలి.అనుభవం ఉన్న వయోవృద్ధ వైద్యులకు పెన్షన్ ఇవ్వాలి. ఆర్టికల్ 36 ప్రకారం సీనియర్ ప్రాక్టిషనర్లను హెల్త్ ప్రొవైడర్లుగా గుర్తించి ఉపాధి కల్పించాలి. ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జాతీయ అధ్యక్షులు బి.ఆర్ ఆంజనేయులు, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నర్రా సునీత, రాష్ట్ర నాయకులు పసుపులేటి శ్రీనివాస్, రాజా రత్నం, సందీప్ కుమార్, తెలంగాణ జేఏసీ నాయకులు రవీంద్ర, ఖలీల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం మౌన దీక్ష నిర్వహించామని నాయకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలకు గ్రామీణ వైద్యులు వెన్నెముకలుగా ఉన్నారని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ దీక్షకు రాష్ట్రం నలుమూలల నుంచి గ్రామీణ వైద్యులు, మహిళా వైద్యులు, మద్దతుదారులు భారీగా హాజరై విజయవంతం చేశారు

## జీలుగుమిల్లిలో అంగన్వాడీపై ఆకస్మిక తనిఖీ

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూపర్ సర్ప్రైజ్ విజిట్



**జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఫిబ్రవరి 16:** చిర్రి బాలరాజు సోమవారం జీలుగుమిల్లి మండలం చంద్రమ్మ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, అక్కడ అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలన జరిపారు.చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు అందుతున్న సేవలు, హాజరు నమోదులు, స్టాక్ రిజిస్టర్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అందిస్తున్న భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పిల్లల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.గర్భిణీలు, బాలింతలు సమయానికి పోషకాహారం తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. కేంద్రంలో తాగునీరు, శుభ్రత, మరుగుదొడ్లు, వంటగది నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మత్తులు, సామగ్రి కొరత ఉంటే వెంటనే నివేదించాలని సూచించారు.ప్రభుత్వం చిన్నారుల పోషణ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని, గ్రామ స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని

## రుద్రం కోట ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దహన ఖర్చులు అందజేత

**వజ్ర భారతి: 16, పిబ్రవరి: వెలేరుపాడు : ( రిపోర్టర్ బాబ్జి ):** రుద్రం కోట ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రుద్రం కోట గ్రామానికి చెందిన ఆటో సభ్యుడు గుండారపు. సాయిబాబు సోమవారం ఉదయం అనారోగ్య రీత్యా కాలం చేయటం జరిగినది. అందుకు రుద్రం కోట ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యులు కలిసి 6,500 రూపాయలు దహన ఖర్చు నిమిత్తం అందజేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో రుద్రం కోట ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొవటం జరిగినది.



# శ్రీ సత్య దేవుని కొండపై ముగిసిన "కోటి తులసి పత్రి పూజ

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా





**అన్నవరం వజ్రభారతి ప్రతినిధి.ముఖే. వీరబాబు ఫిబ్రవరి :-16:** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 6 నుండి ప్రారంభమైన " కోటి తులసి పత్రి పూజ " 15 ఆదివారంతో ఘనంగా ముగిసింది చివరి రోజైన ఆదివారం ఉదయం నుండి ధన్వంతరి హోమం రుద్ర హోమం ప్రారంభించి వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు పురోహితుల బృందంతో భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి నిర్వహించారు పూజా కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు ఆలయ చైర్మన్ ఐ.వి రోహిత్ కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు వేద పండితులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు పూజా లో పాల్గొన్న దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ ఈవో వేంద్ర త్రినాధరావు దంపతులు భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆ సత్య దేవుని కృప ప్రతి ఒక్కరి పైన ఉండాలని అన్నారు అనంతరం పూజలో పాల్గొన్న 62 మంది వైదిక బృందానికి దేవస్థానం తరుపున ప్రశంసా పత్రాలు అందజేశారు మహాశివరాత్రి సందర్భంగా గర్భాలయంలో ఉన్న లింగోద్భవ సమయంలో పరమేశ్వరుడికి అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆదివారం కావడంతో స్వామి రథోత్సవ సేవా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ మార్కెట్ యార్డ్ చైర్మన్ బద్ది రామారావు మణి యాళ్ల జగదీష్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ వీర్ల సూరిబాబు మాజీ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు రాజాల చిట్టిబాబు మద్దు వీరబాబు వలివేల సతీష్ కడుపుకట్ల కృష్ణ మెరపల నరసయ్య తదితర కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3.46 లక్షల ఆర్థిక సాయం

### 7 కుటుంబాలకు చెక్కులు అందజేసిన ఎంపీ ఉదయ్

**కాకినాడ,వజ్రభారతి,ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో, ఫిబ్రవరి, 16:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరంలో ఉన్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా, కాకినాడ పార్లమెంట్ పరిధిలోని 7 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.3,46,870 విలువైన చెక్కులను కాకినాడలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్వయంగా అందజేశారు. ఆరోగ్య సమస్యలు, అత్యవసర పరిస్థితులు మరియు అనుకోని ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఈ ఆర్థిక సాయం అందించబడింది. ఈ సహాయం అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు లబ్ధిదారుల వివరాలు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి కర్రి సత్యవతి (శంఖవరం), కూనిశెట్టి చిన వెంకట రమణ (యు.జెపురం), రాసంశెట్టి స్వామి (మెరక చామవరం), చల్లా చరణ్ (యు.జెపురం)లకు చెక్కులు అందజేశారు. జగ్గంపేట నియోజకవర్గం నుంచి పితాని నల్లబ్బాయి (మల్లెపల్లి)కి ఆర్థిక సహాయం అందించారు. కాకినాడ నగరం నుంచి కొంద్రు సత్తియ్య (దుమ్ములపేట)కు చెక్కు అందించారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి నాళం కృష్ణవేణి (చిత్రాడ)కు సీఎం సహాయనిధి ద్వారా మద్దతు



లభించింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి పక్కనే ఉంటుందని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేలాది కుటుంబాలకు తక్షణ ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించడం తన ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు తమకు అవసరమైన సహాయం కోసం ఎంపీ కార్యాలయాన్ని సంప్రదించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాల్మీకి ఫెడరేషన్ కు నిధులు కేటాయించాలని బివిఎస్ నాయకుల ర్యాలీ

**పెండింగ్లో ఉన్న అన్ని నిధులను తక్షణమే విడుదల చేయాలి.**

**ఫెడరేషన్ కు ప్రత్యేక వార్షిక బడ్జెట్ కేటాయించాలి.**

**బోయ వాల్మీకి సంక్షేమ పథకాల అమలుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి.**

**తుగ్గలి ఫిబ్రవరి 16( వజ్ర భారతి న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గలి లోని వాల్మీకి సర్కిల్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన ( బోయ వాల్మీకి సమితి ) బివిఎస్ పత్తికొండ నియోజకవర్గం కార్యదర్శి తలారి చెన్నకేశవులు, బివిఎస్ తుగ్గలి మండల అధ్యక్షులు వి వి నాయుడు, బివిఎస్ తుగ్గలి మండల కార్యదర్శి బొల్లవానిపల్లె నాగరాజు లు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయ వాల్మీకి







సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ బోయ వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది, కానీ నిధులు లేక వాల్మీకులు ఆర్థికముగా అభివృద్ధి చెందడం లేదు. అదే విధముగా వాల్మికులకు సంబంధించి నిరుద్యోగులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచు కోవడం కోసం ప్రత్యేకమైన బడ్జెట్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ రవి కు వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసిల్దార్ రవి మాట్లాడుతూ సంబంధిత అధికారులకు పంపిస్తామని మా వంతు సహకారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్, మామిళ్ళకుంట వైసీపీ మండల సెక్రెటరీ సత్యనారాయణ ( సత్తప్ప ), పగిడిరాయి డీలర్ సుంకన్న, జొన్నగిరి చెరువు నీటి సంఘం అధ్యక్షులు గుంతా రంగస్వామి, పెండేకల్ హరి, ఆర్ఎంపీ డాక్టర్ ఖాసీం నాయుడు, తుగ్గలి గ్యాంగ్గి అరవ శ్రీనివాసులు, తుగ్గలి చెరువు సురేష్, బివిఎస్ తుగ్గలి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఫిబ్రవరి 16:- పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా, త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు,ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్,డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి,ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ....పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు.అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు.పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్-ఎల్ఏ,రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.అనంతరం అర్జీదారులనుండి వారు 79 అర్జీలను స్వీకరించారు.





## కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటా

### బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కొత్త చెరువు,వజ్ర భారతి ఫిబ్రవరి 16:-టిడిపి కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లవేళలా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తానని, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.కొత్తచెరువు మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన,టీడీపీ కార్యకర్త బేల్దారి శ్రీనివాసులు మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని,పాత్రికేయుడు ఆలకుంట్ల రాజు తండ్రి పెద్దన్న (53)ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని, సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు.అదేవిధంగా కొత్తచెరువులో రైతు సనావుల్లాకు చెందిన గడ్డివామి పూర్తిగా కాలిపోవడంతో,ఆ రైతు కుటుంబాన్ని మాజీ మంత్రి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఆ కుటుంబాలకు ఆత్మస్థైర్యం కల్పించి ధైర్యం చెబుతూ.. ఆ కుటుంబాలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు.ఏ కష్టం వచ్చినా మీ కష్టసుఖాల్లో తాను భాగస్వామిగా నిలుస్తానని భరోసా ఇచ్చి వారిని ఓదార్చారు. అదేవిధంగా మండలంలోని కేశపురంలో,ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని ఆ గ్రామానికి చెందిన పలువురు ముస్లింలు మాజీమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.తప్పకుండా ఆ సమస్యను పరిష్కరిస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల పట్టణ కన్వీనర్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు,టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ,హర్షా,ప్రకాష్ , బండ్లపల్లి రాజు,కొత్త చెరువు కు చెందిన కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులకు చట్టపరిధిలో త్వరతగతిన న్యాయం జరిగేలా చూడాలి

### జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్




**పుట్టపర్తి,వజ్ర భారతి (సత్యసాయి జిల్లా ప్రతినిధి)ఫిబ్రవరి 16:-** పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీదారులకు చట్టపరిధిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పోలీసు అధికారులులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని,కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన,ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రజల ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,పీజీఆర్ఎస్ లో వచ్చిన సదరు సమస్యలపై త్వరితగతిన స్పందించి,నిర్ణీత గడువులోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని సూచించారు.ఫిర్యాదుదారుల సమస్యను క్షుణ్ణంగా విని సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు.ప్రజల ఫిర్యాదులను పూర్తి స్థాయిలో విచారించి,మొదటిసారే చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు తమ సమస్యలను పరిష్కరిస్తారనే భరోసాను, బాధితులకు కల్పించే విధంగా అర్జీల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపాలని అధికారులకు సూచించారు.ఈరోజు జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు,ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు,భూ సమస్యలు, ఇతర పలు వ్యక్తిగత సామాజిక సమస్యలపై వచ్చిన 35,, ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తో పాటు అడిషనల్ ఎస్పీ అంకిత సురాన,ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజమండ్రి ఎంపీ ని కలిసిన హెచ్పీసీఎల్ కార్మికులు.....

**గోకవరం, వజ్రభారతి,ఫిబ్రవరి 16:(చిక్కిరెడ్డి వీరబాబు) :** గోకవరం మండలం వీరలంక పల్లి గ్రామంలో 10 సంవత్సరాలగా పనిచేస్తున్న కార్మికులను సరైన పద్ధతిలో పిఎఫ్ డబ్బులు సరైన సమయంలో ఇవ్వకపోవడం 8 నెలలుగా పెండింగ్లో ఉండడం హెచ్పీసీఎల్ సిబ్బందికి కూడా కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోకపోవడంతో ఈరోజు విసిగి చెంది రాజమండ్రి ఎంపీ అయినా దగ్గుపాటి పురందేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించిన హెచ్పీసీఎల్ యూనియన్ సభ్యులు కట్ట శ్రీరామ్ తదితరులు వెళ్లి సమస్య పరిష్కారం చేయాలని ఎంపీ పురందేశ్వరి కి చెప్పడం జరిగిందని యూనియన్ ప్రెసిడెంట్ కట్టా శ్రీరామ్ అన్నారు



# బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖీ.వీరబాబు ఫిబ్రవరి :- 16:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా హర్షం వ్యక్తం చేశారు. తమ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తెలిపారు. అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ సమగ్రంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల మెరుగుదల, ఉన్నత విద్యలో సీట్ల పెంపు, పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్లు, డిజిటల్ లెర్నింగ్ విస్తరణ వంటి చర్యలు యువత భవిష్యత్తుకు దోహదం చేస్తాయని అన్నారు.వైద్య రంగంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అప్‌గ్రేడ్, జిల్లా ఆసుపత్రుల్లో ప్రత్యేక విభాగాలు, పేదలకు ఉచిత వైద్య సేవలు, వైద్య సిబ్బంది నియామకాలు వంటి నిర్ణయాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు.రైతులకు పంట మద్దతు ధర బలోపేతం, సాగునీటి ప్రాజెక్టులకు అధిక నిధులు, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సబ్సిడీలు, గోదాములు, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు వంటి అంశాలు వ్యవసాయ రంగానికి ఊతమిస్తాయని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వేగవంతానికి ప్రత్యేక నిధులు, పునరావాసానికి కేటాయింపులు చేయడం అభినందనీయమన్నారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, విద్య, వైద్య సదుపాయాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రత్యేక పథకాలు, మహిళా సాధికారతకు ఆర్థిక సహాయం వంటి చర్యలు సామాజిక న్యాయానికి దోహదం చేస్తాయని అన్నారు. రాజధాని మౌలిక వసతుల అభివృద్ధి, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, పట్టణాల్లో డ్రైనేజీ , తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల నిర్మాణం, గృహ పథకాలు, విద్యుత్ సరఫరా మెరుగుదల వంటి అంశాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని తెలిపారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, స్టార్టప్‌లకు ప్రోత్సాహం, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్ (బాబి) తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధుల సేవే మహోన్నత సేవ... పెద్దాపురం వృద్ధాశ్రమానికి

## ఎంపీ రూ.50 లక్షల మంజూరు

### ప్రశాంత నిలయం నిర్మాణానికి ఎంపీలాడ్స్ నుంచి భారీ నిధులు

### పనులను పరిశీలించిన ఎంపీ ఉదయ్



**పెద్దాపురం,వజ్రభారతి,ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో,ఫిబ్రవరి, 16:-** వృద్ధుల చిరునవ్వే మన సమాజానికి అసలైన ఆశీర్వాదం" అన్న భావంతో ముందడుగు వేస్తూ, పెద్దాపురం పట్టణంలో నిర్మాణంలో ఉన్న ప్రశాంత నిలయం వృద్ధాశ్రమాన్ని తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించి, సంబంధిత నిర్వాహకులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపద అని పేర్కొన్నారు. జీవితాంతం కుటుంబం, సమాజం కోసం శ్రమించిన పెద్దలకు గౌరవప్రదమైన జీవితం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆశ్రయం కోసం ఎదురు చూస్తున్న వృద్ధుల జీవితాల్లో భరోసా నింపే లక్ష్యంతో ఈ వృద్ధాశ్రమం నిర్మాణం చేపట్టడం అభినందనీయం అని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా అనాథ, నిరాధార వృద్ధులకు సురక్షితమైన నివాసం, ఆహారం, వైద్య సేవలు, మానసిక భరోసా కల్పించబడుతుందని తెలిపారు. వృద్ధులు ఒంటరితనం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ వృద్ధాశ్రమ నిర్మాణానికి తనవంతు సహకారంగా ఎంపీలాడ్స్ నిధుల నుండి రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఈ నిధులతో నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి త్వరలోనే వృద్ధులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం సామాజిక సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సేవే తన ధ్యేయమని, అవసరమైన ప్రతి చోట సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్శనలో స్థానిక నాయకులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### రంప ఎర్రంపాలెం గ్రామంలో

## ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

**అన్నదాన కార్యక్రమంముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్**



**గోకవరం, వజ్రభారతి, ఫిబ్రవరి 16:(చిక్కిరెడ్డి వీరబాబు):** జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఉన్న శ్రీ కళ్యాణదుర్గం మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద శివరాత్రి సందర్భంగా సోమవారం నాడు గొప్ప అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ముందు గా తుమ్మలపల్లి రమేష్ స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయచ్చుకలు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నావణాసి విష్ణు, గంటా తేజ,గుల్లింకల నాని,సూరపరెడ్డి ం ా వ ం క ్ ృ ష ్ ణ , న ా గ ్ దత్తనాగేశ్వరరావు,మంగారావు,నవనాసి చిన్న కాశి,జీవి నాయుడు, దాడి చిన్న బుజ్జి, కాయల మణికంత, లంకా సత్యనారాయణ, పాలెం బాబీ, గో?కేడ పండు, వంశీ మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు






### ఎస్ ఎన్ వి టి జూనియర్ కళాశాలలో

## ఘనంగా ఫేర్వెల్




**తణుకు,వజ్రభారతి, ఫిబ్రవరి 16:** తణుకు పట్టణంలోని శ్రీమతి నడింపల్లి వర్ధనమ్మ తిరుపతి రాజు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం నిర్వహించిన ఫేర్వెల్ వేడుక ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి డా: ముళ్ళపూడి రేణుక హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితాల్లో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, కష్టపడి సాధించాలని సూచించారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించగల రని ఆమె పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.ఇంటర్మీడియట్ ఒకేషనల్ గ్రూపులో డిస్ట్రిక్ట్ ఫస్ట్ వచ్చిన విద్యార్థిని కొల్లి బ్లెస్సిని అభినందించారు.ఫేర్వెల్ వేడుకలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, అనుభవాల పంచుకోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. తులసి లక్ష్మి మరియు జి. శ్యాం కుమార్,డి.శ్రీనివాసన్, కె. ప్రేమ కుమారి కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోరబండ పుణ్యక్షేత్రం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పసల శ్రీరాములు, పసల ఈశ్వరమ్మ



**తుగ్గలి ఫిబ్రవరి 16 (వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని బోడిబండ గ్రామంలో వెలసిన బోడబండ పకీరప్ప, తిమ్మ గురుడు స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పసల శ్రీరాములు, పసల ఈశ్వరమ్మ,దేవాలయంలో ఉదయం నుండి పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హాస్పిటల్ కి వెళ్లి సీఎం సహాయక నిది చెక్కును అందించిన ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు..



**పోలవరం ఫిబ్రవరి 16 ( వజ్ర భారతి):** రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సహాయాన్ని పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అందజేశారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గడుసుల ఏడుకొండలు ప్రస్తుతం రాజమండ్రిలోని డెల్టా హాస్పిటల్ (హెల్త్ కేర్ సెంటర్)లో చికిత్స పొందుతున్నారు. సోమవారం బాధితుడి పరిస్థితిని తెలుసుకునేందుకు స్వయంగా హాస్పిటల్‌కు వెళ్లిన బొరగం శ్రీనివాసులు, ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 2,01,161 (రెండు లక్షల వెయ్యి నూట అరవై ఒక్క రూపాయిలు) విలువైన ఎల్‌ఓసీ చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు మరియు హాస్పిటల్ యాజమాన్యానికి అందజేశారు.

**ప్రభుత్వ సహకారం మరువలేనిది**

ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. బాధితుడు ఏడుకొండలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి, ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు మరియు బాధితుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



**రాజమహేంద్రవరం, వజ్రభారతి ఫిబ్రవరి 16:(ఎండి నజీర్ అహ్మద్):** సంస్థల డైరెక్టర్ యలమంచిలి శ్రీధర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు మొబైల్ ఫోన్లలో ఎక్కువ సమయం గడుపుతున్నారని, వారిని మైదానంలోకి తీసుకువచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి జోన్లకు చెందిన పాఠశాలల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఎం.వి. సురేష్ విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగి దేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా రాజమండ్రి అదనపు ఎస్పీ చెంచురెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు క్రమశిక్షణ, సమయపాలన, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి మరియు కాకినాడ కాలేజీల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఎం. హరిప్రసాద్, ప్రాంతీయ అధికారులు వి. ఉదయ శంకర్, పి. శ్రీనివాస్, ఎం.వి.ఎల్. నరేష్, ఆల్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆర్.పి. రాజశేఖర్, ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విజయం ముంగిట ఆగిపోయిన అభ్యర్థులకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే తాటి...

### అధైర్యపడొద్దు..అభ్యర్థులకు భరోసా ఇచ్చిన తాటి వెంకటేశ్వర్లు.

**అశ్వారావుపేట, వజ్రభారతి, ఫిబ్రవరి 16:** అశ్వారావుపేట, నియోజకవర్గంలోని సోమవారం తాటి వెంకటేశ్వర్లు, పలువురు నాయకుల ఇళ్లను సందర్శించి వారితో చర్చించారు. ముఖ్యంగా జుజ్జురపు శ్రీరామ మూర్తి నివాసానికి వెళ్లి వారిని పలకరించడంతో పాటు, నాయకులు యు.ఎస్. ప్రకాష్ మరియు రఘురామ్ సెట్టిపల్లి గృహాలను సందర్శించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఫలితం ఎలా ఉన్నా, ప్రజా క్షేత్రంలో ఉంటూ కార్యకర్తలకు తోడుగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కౌన్సిలర్ అభ్యర్థులను వ్యక్తిగతంగా కలిసి వారిలో ధైర్యాన్ని నింపారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ నిరాశ చెందవద్దని, తాము ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ కట్రం స్వామి దొర, మాజీ జెడ్పిటిసి అంకిత మల్లికార్జునరావు, యూఎస్ ప్రకాష్, టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, జుజ్జవరపు శ్రీరామమూర్తి, ఏలేటి పార్వతి, శెట్టిపల్లి రఘురాం, ఎండి రెహనా బేగం, చిక్కం గోపికృష్ణ, వీర్రాజు ఆరేపల్లి రాంబాబు, నీలం రత్న వేణి, ఇస్లావత్ లక్ష్మీ, నార్లపాటి శ్రీనివాసరావు, షేక్ మీరబీ, తగరం జగన్నాథం,మరియు కౌన్సిలర్ అభ్యర్థులు స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర దిశ, దశ మార్చేందుకు బడ్జెట్ మార్గదర్శకం

### ప్రజల జీవితాల్లో మార్పులు తెచ్చే రాష్ట్ర బడ్జెట్.. అన్ని రంగాలకు ప్రాధాన్యత కల్పించిన కూటమి

**తణుకు, వజ్రభారతి, ఫిబ్రవరి 15:** గత వైసీపీ అయిదేళ్ల పాలనలో అభివృద్ధిలో పదేళ్లు వెనక్కు నెట్టేయబడిన రాష్ట్రాన్ని తిరిగి పునర్నిర్మాణం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం దిశ, దశ మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆదివారం తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా రూ. 3.32 లక్షల కోట్లుతో బడ్జెట్ ప్రవేశపెట్టి వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం వంటి రంగాలను బలోపేతం చేసేందుకు ప్రణాళికలు చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా మూల ధన వ్యయానికి రూ. 53,915 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందని చెప్పారు. విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి ఏడాదికి మార్పు వచ్చేలా అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి చోటు చేసుకునేలా



బలహీనవర్గాల జీవన ప్రమాణాల్లో మార్పు జరిగేలా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ వ్యవసాయం, సాగునీటి రంగం, విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ యువతకు ఉపాధి ఇచ్చే పెట్టుబడులను ఆకర్షిస్తూ బడ్జెట్ రూపొందించిన విధానం పట్ల అభినందనలు తెలిపారు. ఎన్నికలకు ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా కేవలం నెలల్లోనే దాదాపు 20 లక్షలు ఉద్యోగాలకు ఎంవోయూలు జరిగాయని గుర్తు చేశారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో రాష్ట్రానికి 25 శాతం పెట్టుబడి దారులు పెట్టుబడులు పెట్టారని చెప్పారు. ప్రభుత్వ రంగంలో దాదాపు 30 వేల ఉద్యోగాలను కల్పించామన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచి వారి ఆర్థిక స్థితిగతుల్లో వృద్ధి ఉండేలా ప్రభుత్వం ముందుకు వెళుతోందని ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యం పేరుతో ఆర్థికంగా నష్టపోకూడదని కూటమి చర్యలు

### సీఎం సహాయ నిధి ద్వారా ప్రత్యేక నిధులు కేటాయింపు

### 37 మందికి రూ. 19.43 లక్షలు సాయం అందజేత



తణుకు, వజ్రభారతి, ఫిబ్రవరి 16: రాష్ట్రంలో వైద్య ఖర్చుల నిమిత్తం ఏ కుటుంబం కూడా ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు నియోజకవర్గంలో 37 మందికి రూ. 19.43 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులను అందజేసి మాట్లాడారు. తణుకు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 20 నెలల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 821 మంది కుటుంబాలకు రూ. 6.36 కోట్లు పైగా అందజేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెద్ద కొడుకులాగా నిలబడుతున్నారని చెప్పారు. సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆదుకుంటున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో వైద్యానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు కల్పించి బడ్జెట్‌లో సుమారు రూ. 19 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి రాబోయే రోజుల్లో పేదలకు కార్పొరేట్ వైద్యం కల్పించే లక్ష్యంతో రూ. 25 లక్షలు బీమా సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, దేశ ప్రదాని నరేంద్రమోదీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వెల్లడించారు.

## కర్నూలు జిల్లాకు బడ్జెట్లో సవరణ చేసి నిధులు కేటాయించాలి: సిపిఎం





**పత్తికొండ ఫిబ్రవరి 16 (వజ్రభారతి న్యూస్):** రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు నిధులు కేటాయించడంపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కర్నూలు జిల్లా వెనుకబడిన జిల్లా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన జిల్లాకు మాత్రం తీవ్రంగా అన్యాయం జరిగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్ నుంచి నాలుగు స్తంభాల వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు దస్తగిరి అధ్యక్షత వహించగా సీనియర్ నాయకుడు రంగారెడ్డి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుక పడ్డ జిల్లా కర్నూలుకు సాగు త్రాగునీటి ప్రాజెక్టు నిర్మించడానికి హంద్రీ నీవా పూర్తిగా చేయాలని అదేవిధంగా ఆర్డీఎస్ కుడి కాలువ వేదవతి రిజర్వాయర్ల నిర్మాణానికి ఒక రూపాయి కూడా బడ్జెట్లో కేటాయించలేదని కేవలం తూతూ మంత్రంగా బడ్జెట్లో నిధులు కేటాయించి చేతులు దులుపుతుందని ఆదోని మెడికల్ కాలేజీ కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ కు నిధులు కేటాయించలేదన్నారు విమర్శించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వేలాదిమంది కార్మికులు ఉన్నారని వారిని ఆదుకోవాల్సినటువంటి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వెంటనే బడ్జెట్లో నిధులు కేటాయించి కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు హమాలి రామాంజనేయులు గోపాల్ ఆటో వర్కర్స్ నాయకులు బిటి సుకప్ప శీను చందోలి కాశి హమాలి నాయకులు చంద్ర మాణిక్యం ఈశ్వరయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుజులు, రసీదు ప్రజానాట్యమండలి నాయకులు కాశి అన్న అలిపిర పాల్గొన్నారు



## మండపేట దుళ్ళ రోడ్డుకు 3.50 కోట్లతో రహదారి పనులకు శ్రీకారం: ఎమ్మెల్యే వేగుళ్ళ.

**మండపేట, వజ్రభారతి, ఫిబ్రవరి 16:** రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. సోమవారం అన్న క్యాంటీన్ వద్ద మండపేట దుళ్ళ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేగుళ్ళ, మున్సిపల్ చైర్మన్ రాణి శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందులో భాగంగా శాస్కి నిధులు ద్వారా మండపేట దుళ్ళ రహదారి నిర్మాణ పనులకు రూ. 3.50 కోట్లు కూటమి ప్రభుత్వం శాంక్షన్ చేసిందని తెలిపారు. ఈ రోడ్డు 10 మీటర్ల వెడల్పుతో సిమెంట్ రోడ్డుగా నిర్మాణం చేయడం జరుగుతుందని ఈ సంధర్భంగా పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆర్ అండ్ బి అధికారులు, తదితర్లు పాల్గొన్నారు.

## మాటలతో కాదు....మెజారిటీతో సమాధానం మిండా హరి బాబు

### విమర్శకులే పొగిడేలా చేసిన ఎన్నికగా గుర్తింపు

### అశ్వారావుపేట మొదటి మున్సిపాలిటీ ప్యానెల్ లో కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం

### ఎమ్మెల్యే జారే కి, అశ్వారావుపేట నియోజకవర్గం నాయకులు జూపల్లి కి కృతజ్ఞతలు



**అశ్వారావుపేట, వజ్ర భారతి, ఫిబ్రవరి 16:** అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికలు 2026లో 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిల్ అభ్యర్థిగా పోటీ చేసిన మిండా హరి అద్భుతమైన మెజారిటీతో ఘన విజయం సాధించి మరోసారి ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్నారు. విమర్శలు, ఆరోపణలు, రాజకీయ ప్రతిస్పందనలు మధ్య కూడా చెదరని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి గెలుపు జెండా ఎగురవేశారు. మిండా హరి రాజకీయ ప్రయాణం ఒక్కరోజులో ప్రారంభమైనది కాదు. గతంలో మాజీ ఉప సర్పంచ్‌గా, అలాగే మాజీ ఎంపీటీసీగా పని చేసి గ్రామ స్థాయిలో ప్రజలకు సేవలందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. స్థానిక సమస్యలపై అవగాహన, ప్రజలతో సాన్నిహిత్యం, అభివృద్ధి పట్ల కట్టుబాటు ఆయనకు మంచి పేరును తెచ్చాయి. ప్రజల ఇళ్ల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను వినడం, తాగునీరు, రోడ్లు, కాల్వలు, వెలుగుదీపాలు వంటి మౌలిక వసతులపై నిరంతరం కృషి చేయడం ఆయన రాజకీయ శైలిగా మారింది. అందుకే 10వ వార్డులో ప్రజలు భారీ మెజారిటీతో ఆయనను గెలిపించి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. "పదవి నాకు గౌరవం కాదు -- బాధ్యత. ప్రజల ఆశలను నెరవేర్చడమే నా లక్ష్యం" అంటూ మిండా హరి పేర్కొన్నారు. విమర్శలను విజయంగా మలుచుకుంటూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన నాయకుడిగా ఆయన ఎదిగారు. వరుస ప్రజా సేవా అనుభవంతో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న మిండా హరి బాబు, 10వ వార్డులో అభివృద్ధికి కొత్త దిశ చూపుతారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# గిరిజనులు కంట పడిన శివయ్య

### గట్టు గూడెం గుట్టపై శివయ్య దర్శనం

### దేవుణ్ణి చూడటానికి వెళ్తున్న చుట్టూ పక్కల ప్రజలు,

### బీజేపీ  హిందూ సంఘాల ఆధ్వర్యంలో పూజలు,



**గట్టు గూడెం, వజ్రభారతి, ఫిబ్రవరి 16:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. దమ్మపేట మండలం గట్టు గూడెం గ్రామ చివారులో గుట్ట మీద శివ లింగం దర్శనం,గిరిజనులకు కనిపించిన శివ లింగం,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వాళ్ళు దేవుణ్ణి చూడటానికి భక్తులను వేల్లనియకపోతే గ్రామస్థులు హిందూ సంఘాల వారికి తెలుపగా ఇ రోజు గ్రామస్థులకు అండగా బీజేపీ మరియు హిందూ సంఘాల కలిసి గుట్ట మీద వెలిసిన శివయ్య దగ్గరకు వెళ్ళి శివయ్య నీ దర్శించుకొని పాలాభిషేకం నిర్వహించి పూజలు నిర్వహించారు,భక్తులకు గ్రామస్థులకు బీజేపీ పార్టీ మరియు హిందూ సంఘాలు అండగా ఉంటాయని దేవుడు విషయంలో ఎవరు ఇబ్బంది పెట్టిన మేము మీకు తోడుగా ఉన్నామని తెలిపారు,ఇ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు తంబళ్ల రవి,సీనియర్ నాయకులు విశ్వేశ్వరరావు,రామాదండు మహిళ అధ్యక్షురాలు నాగవర్ధనమ్మ,చారి,మల్లేశ్,గ్రామస్థులు,భక్తులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ భూక్య ఉదయ జ్యోతి కి శుభాకాంక్షలు తెలిపిన తాటి.



**అశ్వరావుపేట, వజ్రభారతి, ఫిబ్రవరి 16:** అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలలో 14వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన భూక్య ప్రసాద్  సతీమణి భూక్య ఉదయ జ్యోతి ని వారి నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మెమొంటోని అందజేసి శుభాకాంక్షలు తెలిపిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంకిత మల్లికార్జున రావు, శెట్టిపల్లి రఘురామ్, వీర్రాజు  తదితరులు పాల్గొన్నారు...

# దైవ కార్యక్రమాల్లో అన్న సమారాధనలు శుభ పరిణామం

### శ్రీభోగలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, వజ్రభారతి, ఫిబ్రవరి 16:** దైవ కార్యక్రమాల్లో అన్న సమారాధన నిర్వహించడం శుభ పరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం వీరమ్మ పార్క్ వద్ద వేంచేసి యున్న శ్రీభోగలింగేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా స్వామివారికి పూజలను నిర్వహించారు. ప్రతి సోమవారం ఈ దేవాలయం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టడం భగవత్ సేవ అని అన్నారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



# తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో థాంక్యు లోకేష్ కార్యక్రమం

### లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విద్యార్థులు

### విద్యార్థుల జీవితంతో ఆడుకున్న జగన్మోహన్ రెడ్డి

### 20 నెలల కాలంలోనే రూ. 2800 కోట్లు చెల్లించిన కూటమి

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి




**తణుకు, వజ్రభారతి, ఫిబ్రవరి 16:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడి వారి భవిష్యత్తును పణంగా పెట్టారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. రాష్ట్రంలో పేద, మధ్య, దిగువ తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల వారి భవిష్యత్తుకు ఎన్నో ఆటంకాలు కలిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించేందుకు జీవో జారీ చేయడం పట్ల విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో కలిసి సోమవారం తణుకులో మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేద, మధ్య, దిగువ తరగతి విద్యార్థులు వారి చదువులకు ఆటంకం కలుగకూడదనే ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసింది అని చెప్పారు. గత ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ఫీజు రియంబర్స్మెంట్ రూ. 4200 కోట్ల బకాయిలు జగన్మోహన్ రెడ్డి పెట్టారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20 నెలల కాలంలో రూ. 2800 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించారని చెప్పారు. ఈ నెలలోనే రూ. 1200 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించడానికి కూటమి ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి కేవలం బటన్ నొక్కుడు పిచ్చితో అనేకమంది విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టారని ఆరోపించారు. 2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని ఒక క్రమ పద్ధతిలో నడిపి ఎక్కడ బకాయిలు లేకుండా దాదాపు 15 నుంచి 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకమంది విద్యార్థులకు కోత పెట్టి కేవలం 9.50 లక్షల మందికి మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి అర్హులు అని చెప్పి అనేకమంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని విమర్శించారు. రాజకీయాల కోసం బటన్ నొక్కుడు, రంగుల పిచ్చితో విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టారని అన్నారు. గతంలో కళాశాలలకు చెల్లించే ఫీజు రియంబర్స్మెంట్ రాజకీయాలకు వాడుకునేందుకు రాజకీయంగా లబ్ధి పొందాలననే దురాలోచనతో తల్లుల ఖాతాల్లో ఫీజు రీయింబర్స్మెంట్ వేస్తున్నానని చెప్పి అస్తవ్యస్త విధానాలతో విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధించి ఐదు సంవత్సరాల్లో ఇవ్వాల్సి ఉండగా కేవలం 16 నెలలు చెల్లించి నాలుగు సంవత్సరాలు బకాయిలు పెట్టారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధ్యతగా తీసుకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రకటనల పిచ్చితో సొంత పేపర్లకు పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చి అనేక వర్గాలకు అన్యాయం చేశారని విమర్శించారు. లోకేష్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్రంలో విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. గత ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో అనేకమంది విద్యార్థులు ఆర్థికంగా నష్టపోయారని ఎమ్మెల్యే రాధాకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులతో పాటు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.3,32,205 కోట్ల బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది

## అభివృద్ధి--సంక్షేమాల 'డబుల్ ఇంజిన్' బడ్జెట్: కూటమి సర్కార్‌పై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రశంసల జల్లు



**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఫిబ్రవరి, 16:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అద్భుతమని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రావులమ్మ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.3,32,205 కోట్లతో రూపొందించిన ఈ బడ్జెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదల సంక్షేమం మధ్య సమతుల్యత సాధించిన చారిత్రాత్మక ముందడుగని అభివర్ణించారు. సామాన్యుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలిచిన ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి జోన్--1 పరిధిలో ఉన్న ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల అభివృద్ధికి రూ.28 వేల కోట్లు కేటాయించడం ద్వారా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధిపై ప్రభుత్వం చూపిన ప్రత్యేక శ్రద్ధ ప్రశంసనీయమని పేర్కొన్నారు. గత ఏడాది పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ.18,848 కోట్లు కేటాయించగా, ఈసారి ఆ మొత్తాన్ని రూ.22,942 కోట్లకు పెంచడం ద్వారా పల్లెల రూపురేఖలు మారనున్నాయని తెలిపారు.జలవనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ భారీగా నిధులు కేటాయించడం ద్వారా సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఇప్పటికే 91 శాతం పూర్తి కాగా, త్వరలోనే పూర్తిస్థాయిలో అమలు అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తాళ్లూరు లిఫ్ట్‌కు రూ.52 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి గ్రామీణాభివృద్ధి శాఖకు అధిక నిధులు కేటాయించడం, గ్రామీణ రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రజా ఆరోగ్యం, సామాజిక భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడలేదని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేందుకు జల జీవన్ మిషన్‌కు రూ.4,000 కోట్ల కేటాయింపు మహిళల కష్టాలను తగ్గించడంలో కీలకమని తెలిపారు. అలాగే వృద్ధులు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించే ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ.27,719 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం తన సామాజిక బాధ్యతను చాటుకుందని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, ఎన్నికల హామీల అమలుకు సూపర్ సిక్స్ పథకాల కోసం నిధుల కేటాయింపు ద్వారా ప్రభుత్వం తన విశ్వసనీయతను నిలబెట్టుకుందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో మైలురాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ రూపొందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఆత్మ చైర్మన్ పైడిపాల సూరిబాబు, పిల్లా చంటి బాబు, అనుకూల శ్రీకాంత్, సర్వసిద్ధి లక్ష్మణరావు, పీల మహేష్, వైబోగుల కొండబాబు యాదవ్, సాంబత్తుల చంద్రశేఖర్, దాసరి సీతారామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువుగా భీమేశ్వర స్వామి రథోత్సవం

# రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, వజ్రభారతి, ఫిబ్రవరి 16.** భీమవరం భీమేశ్వర స్వామి రథోత్సవం కనుల పండువగా సాగింది. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కొబ్బరి కాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. దేవస్థానం నుంచి సింహాద్రి అప్పన్న దేవస్థానం రోడ్డు, రెస్ట్ హౌస్ రోడ్డు మీదుగా మావుళ్ళమ్మ దేవస్థానం వరకు రథోత్సవం సాగింది. అధిక సంఖ్యలో భక్తులు రథోత్సవాన్ని తిలకించారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, ఆలయ ఈవో, చైర్మన్, పాలకవర్గ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.






## కొత్తపల్లిలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుపై అధికారులు, రైతులతో సమీక్ష

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి




**భీమవరం: వజ్రభారతి, ఫిబ్రవరి 16:** కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు కానున్న సబ్ స్టేషన్ కారణంగా రైతుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకునేందుకు కలెక్టరేట్ పి జి ఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన విద్యుత్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు, మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు అధికారులతో కలిపి రైతులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. గణపవరం మండలం కొత్తపల్లిలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కారణంగా భీమవరం నుండి కొత్తపల్లి వరకు నూతన విద్యుత్ టవర్లు, లైన్లు ఏర్పాటుతో భూమి నష్టపోతున్న రైతుల అభ్యంతరాలు, అభిప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంకు భీమవరం, ఉండి, పాలకోడేరు, గణపవరం మండలాల నుండి హాజరైన రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. పంట పొలాలు మీదుగా విద్యుత్తు లైన్లు వెళ్లడం ద్వారా భూమి వ్యాల్యూ తగ్గుతుందని రైతులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సాధ్యమైనంత వరకు రైతులకు ఎక్కువ నష్ట పరిహారం అందించాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ టవర్లు వేసే స్థల విస్తీర్ణం, విద్యుత్తు లైన్ల మార్గానికి ప్రభుత్వం నియమ, నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. భీమవరం, ఉండి, పాలకోడేరు, గణపవరం మండలాలలోని 11 గ్రామాల ద్వారా నూతన విద్యుత్ టవర్లు వేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి కొత్త విద్యుత్ ప్రాజెక్టు రావడం ద్వారా జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భీమవరం, ఉండి, గణపవరం, పాలకోడేరు మండలాల తహసిల్దారులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బోరబండ పుణ్యక్షేత్రం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పసల శ్రీరాములు, పసల ఈశ్వరమ్మ



**తుగ్గలి ఫిబ్రవరి 16 (వజ్ర భారతి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని బోడిబండ గ్రామంలో వెలసిన బోడబండ పకీరప్ప, తిమ్మ గురుడు స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పసల శ్రీరాములు, పసల ఈశ్వరమ్మ,దేవాలయంలో ఉదయం నుండి పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



**రాజమహేంద్రవరం, వజ్రభారతి ఫిబ్రవరి 16:(ఎండి నజీర్ అహ్మద్):** సంస్థల డైరెక్టర్ యలమంచిలి శ్రీధర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు మొబైల్ ఫోన్లలో ఎక్కువ సమయం గడుపుతున్నారని, వారిని మైదానంలోకి తీసుకువచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి జోన్లకు చెందిన పాఠశాలల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఎం.వి. సురేష్ విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగి దేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా రాజమండ్రి అదనపు ఎస్పీ చెంచురెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు క్రమశిక్షణ, సమయపాలన, జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి మరియు కాకినాడ కాలేజీల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఎం. హరిప్రసాద్, ప్రాంతీయ అధికారులు వి. ఉదయ శంకర్, పి. శ్రీనివాస్, ఎం.వి.ఎల్. నరేష్, ఆల్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆర్.పి. రాజశేఖర్, ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# వీఆర్వోలు తహసిల్దార్ కార్యాలయాలు ముందు నిరసన

### నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూపతి రాజు రవీందర్ రాజు.

### వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ రెవెన్యూ సర్వేర్లకు, అధికారులకు అండగా ఉంటాం రాష్ట్ర నాయకులు

**భీమవరం, వజ్రభారతి, ఫిబ్రవరి 16:** రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర సంఘం పిలుపుమేరకు వీఆర్వోలపై పని ఒత్తిడితో మా విఆర్వోలు యాక్సిడెంట్లు పాలవడం, కొంతమంది ఆత్మహత్యలకు పాలవడంతో అధికారుల వైఖరిపై రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రంలోని అన్ని తాహసిల్దార్స్ కార్యాలయలవద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నాము. అలాగే చనిపోయిన వీఆర్వోలకు సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబాలకు సంఘీభావంగా ఉంటామని తెలియజేస్తూ, రాష్ట్రంలో పనిచేస్తున్న వీఆర్వోలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు అని ఎవరు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. మీకు అండగా ఉంటుందని తెలియజేయడానికి ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో రెవిన్యూ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులలో సమన్వయం లేకపోవడం వల్ల గ్రౌండ్ లెవెల్ పనిచేస్తున్న మా గ్రామ రెవెన్యూ అధికారులుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డిపార్ట్మెంట్ జాబ్ చార్ట్ ప్రకారం ఏ జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలో కూడా స్పష్టత లేకుండా ఒకేసారి అన్ని విధులు చేయాలని ఒకపక్క రెవెన్యూ, మరోపక్క జిఎస్డబ్ల్యూఎస్ అధికారులు ఎవరికి వారు, వారు చెప్పిన పని చేయాలని ఒత్తిడి చేయడంతో చాలామంది వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలపై ఇప్పటికే మా రాష్ట్ర ఉన్నత అధికారుల దృష్టికి మా గ్రామ రెవెన్యూ అధికారులసమస్యలు పరిష్కరించాలని తెలియజేసిన ఎటువంటి న్యాయం చేయలేదని అందువల్లనే రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఆందోళన కార్యక్రమంలో భాగంగా జనవరి 12వ తేదీ నుండి వర్క్ టూ రూల్ అమలు చేయాలని రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు ఉన్నతాధికారులకు తెలియజేసి రాష్ట్ర వ్యాప్తంగా వర్క్ టూ రూల్ అమలు చేస్తూ ఉంటే కావాలని కొంతమంది అధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వడం బలవంతంగా రాత్రులు, పగలు టైం తో సంబంధం లేకుండా సెలవు రోజులు, పండుగ రోజుల్లో, కూడా పనిచేయాలని ఒత్తిడి చేయడం జరుగుతుంది. ఈ విధంగా మా గ్రామ రెవెన్యూ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నందున, వర్క్ టూ రూల్ అమలు చేస్తామని అప్పటికి అధికారులు స్పందించకపోతే, రాష్ట్ర సంఘ నిర్ణయం మేరకు ఏ కార్యచరణకు పిలుపునిచ్చిన చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నెల ఒకటో తేదీన ఆదివారం, సెలవు రోజు, వస్తే ముందు రోజే పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పెట్టడం తర్వాత సెలవు రోజున సెలవు తీసుకునే లాగా ముఖ్యమంత్రి చెబుతూ ఉంటే రోజువారి విధులు సర్వేలు విషయంలో అధికారులు మాత్రం టైం తో సంబంధం లేకుండా రాత్రులు, పగలు, సెలవు రోజులు, పండుగ రోజుల్లో, కూడా విధులు చేయాలని ఒత్తిడి చేయడం చూస్తూ ఉంటే కావాలని ఉద్యోగులను కూటమి ప్రభుత్వానికి దూరం చేయడానికి కుట్ర జరుగుతుందని, అలాగే గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో, పాస్ పుస్తకాలలో జరిగిన తప్పులు విషయంలో సరి చేయకుండా మరల అవే పుస్తకాలు ఇవ్వడం వల్ల రైతులకు ఉపయోగం లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. జనవరి 10వ తేదీన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వెంటనే తప్పులు తడకలుగా ఉన్న పాస్ పుస్తకాలు పంపిణీ నిలుపుదల చేసి తప్పులను సరి చేసిన తర్వాతే రైతులకు ఇబ్బంది లేకుండా కొత్త పాస్ పుస్తకాలు రైతులకు ఇవ్వాలని ఒక మంచి ఆలోచనతో ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుని అధికారులను ఆదేశిస్తే ముఖ్యమంత్రి ఆశయాలుకూడా నెరవేరకుండా, వీఆర్వోలకు రైతుల నుండి సమాచారం తీసుకోవడానికి, తప్పులు సరి చేయడానికి, కావలసిన టైం ఇవ్వకుండా మరల అధికారులు గత ప్రభుత్వంలో జరిగిన తప్పుల్ని సరిగ్గా సరి చేయకుండా మరల మాతో తప్పులు చేయించి రైతులకు తప్పులు తడకలుగా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తే రైతులు కూటమి ప్రభుత్వాన్నికూడా విమర్శించడం జరుగుతుంది. మరియు విఆరలను కూడా దోషులుగా చూడడం జరుగుతుంది. అందువలన గ్రౌండ్ లెవెల్ లో ఉన్న వాస్తవ పరిస్థితులను తెలుసుకొని రీసర్వే, మరియు రీ సర్వే జరిగిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు కరెక్ట్ గా రైతులకు అందజేయాలంటే వీఆర్వోలకు, సర్వేర్లుకు కావలసిన సమయం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాము అలాగే మా సమస్యలపై కూడా వెంటనే మాతో చర్చించి సమస్యలు పరిష్కారానికి కూడా కృషి చేయాలని ముఖ్యమంత్రి ని కోరుతున్నట్లు ఒక ప్రకటన ద్వారా రాష్ట్ర నాయకులు తెలిపారు.

## స్వతంత్రం వచ్చాక మొదటిసారి మైనార్టీ ప్రాధాన్యత

### సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ రెహనా బేగం

### వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు

### పండగ వాతావరణం లో సత్తుపల్లి పట్టణ ప్రజలు



**సత్తుపల్లి ఫిబ్రవరి 16 (వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి శ్రీనివాస్ బట్రా):** స్వతంత్రం అనంతరం తొలిసారిగా సత్తుపల్లి మున్సిపాలిటీ పీఠం మైనార్టీ వర్గాలకు దక్కడం స్థానికంగా విశేష చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలో మైనార్టీ వర్గాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. మంత్రి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆశీస్సులతో రహీన బేగం కమల్ భాష మున్సిపల్ చైర్పర్సన్గా ఎంపిక కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. అలాగే 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సేవలందిస్తున్న గొంతు సుమలత వేణు మూడో వార్డు నుంచి మెజార్టీతో గెలిచి వైస్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. పట్టణ కోఆర్డినేటర్ చల్లగుండ్ల నరసింహారావు ఆధ్వర్యంలో 23 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. అభివృద్ధిని ఆకాంక్షిస్తూ --– ఇద్దరి పేరుమీద ప్రకటన రహీన బేగం కమల్ భాష మాట్లాడుతూ:సత్తుపల్లి ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారదర్శక పాలన తన ప్రాధాన్యాలుగా ఉంటాయని తెలిపారు. మైనార్టీ వర్గాలకు మాత్రమే కాకుండా ప్రతి వర్గానికీ సమాన న్యాయం జరిగేలా కృషి చేస్తానని చెప్పారు. బొంతు సుమలత వేణు పేర్కొంటూ: వైస్ చైర్మన్గా ప్రజల ఆశలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని, ముఖ్యంగా మహిళలు, యువత, పేద కుటుంబాల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజలు కూడా ఈ ఇద్దరు నాయకులు సమన్వయంతో పనిచేసి సత్తుపల్లిని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నారు





## అక్రమ సారా విక్రయిస్తున్న బొడ్డు సత్యవతిని పోలీసులు రంపచోడవరం కోర్టుకు తరలింపు

**రాజవొమ్మంగి,వజ్ర భారతి, ఫిబ్రవరి 16. కేవీడీ ప్రభాస్:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజవర్గం రాజవొమ్మంగి లోని కమ్మరిపేట గ్రామానికి చెందిన బొడ్డు సత్యవతి అనే మహిళను అక్రమ సారా విక్రయాల కేసులో పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఆమె ఇంటి వద్ద అక్రమంగా సారా విక్రయాలు జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారంపై స్థానిక పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. దాడి సమయంలో సత్యవతి ఇంటిలో ఐదు లీటర్ల అక్రమ సారా నిల్వ ఉంచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఘటన స్థలంలోనే ఆమెను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ వెల్లడించారు. అనంతరం నిందితురాలిని రంపచోడవరం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ దాడిలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలో అక్రమ మద్యం విక్రయాలపై రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తామని ఎస్సై శివకుమార్ స్పష్టం చేశారు. అక్రమంగా సారా విక్రయాలు జరుగుతున్నట్లు ఎవరైనా గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ సారా వ్యాపారం గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సమస్యలకు దారితీస్తోందని, దీనిని నిర్మూలించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి తనిఖీలు మరింత కట్టుదిట్టంగా కొనసాగుతాయని తెలిపారు.



# మహా శివరాత్రి పుణ్యస్నానాలు 1.31 లక్షలు

**రాజమహేంద్రవరం, వజ్రభారతి,ఫిబ్రవరి 16:(ఎండి నజీర్ అహ్మద్):** మహా శివరాత్రి సందర్భంగా నగరంలోని ఘాట్‌ల వద్ద భక్తుల రద్దీ భారీగా కొనసాగింది. అర్ధరాత్రి నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు 1.31 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి పది గంటల మధ్య అత్యధికంగా 16,410 మంది కోటిలింగాల ఘాట్, పుష్కర ఘాట్‌లలో స్నానాలు చేశారు. పది ఘాట్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా పరిస్థితిని నిరంతరం గమనించినట్లు తెలిపారు. భక్తుల భద్రత కోసం పోలీసులు, సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టగా, చిన్నారులకు గుర్తింపు చీటీల ద్వారా తప్పిపోయిన ముగ్గురు పిల్లలను వెంటనే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. మొత్తం 1,200 మంది అధికారులు, సిబ్బంది, 77 మంది సేవకులు విధుల్లో పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదం లో యువకుని కి తీవ్ర గాయాలు



**తాళ్లపూడి, వజ్ర భారతి ఫిబ్రవరి 16:** పట్టిసీమ నుండి కొవ్వూరు వెళుతూ మార్గ మద్యం లో తాళ్లపూడి వద్ద యేటి గట్టు రోడ్ లో  బైక్ పై వెళుతున్న యువకుడు అదుపు తప్పి రోడ్ ప్రమాదానికి గురయ్యాడు. కేంబురి నాని అను ఇతను గుడివాడ కు చెందిన యువకుని గా తెలిసింది. రాజమండ్రి లో నలుగురు స్నేహితులు తో కలిసి శివరాత్రి వేడుకలు కోసం పట్టిసీమ వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గుర్తు తెలియని వాహనం కారణంగా  ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటన లో మోటార్ బైక్ హెడ్ పగిలి పోయింది. యువకుని తలకు  బలమైన గాయాలు కాగా రక్తం ఎక్కువగా పోయింది. తక్షణ వైద్యం కోసం ఏలూరు తరలించ గా  వైద్య సేవలు పొందుతున్నట్లు సమాచారం.

## స్నేహితుని ఆరోగ్యం.కోసం 35 వేలు సహకారం అందించిన జోడాల మిత్రబృందం.



**తాళ్లపూడి, వజ్ర భారతి ఫిబ్రవరి 16:** పెదవేగి గురుకుల కళాశాల లో చదువుకున్న మిత్రులలో ఒకరైన మనెల్లి రాంబాబు సంవత్సరం కాలంగా పక్షవాతం తో బాధపడుతున్న  నేపథ్యం లో సేవా కార్యక్రమాల్లో ముందుండే జోడాల పిలుపు తో స్నేహితుడు రాంబాబుకు  బ్యాచ్ స్నేహితులు 35000 రూపాయలు మరియు 2 నెలలకు సరిపడా ఇంటి సరుకులు అంద చేశారు. తమ బ్యాచ్ లో వేరు వేరు గ్రామాలలో పట్టణాలలో స్థిరపడిన అందరూ స్పందించి ఆపన్న హస్తం అందించారు. రాము, శ్రీనివాస్, ప్రభాకర్, రాంబాబు, రమేష్, ప్రసాద్ ప్రభాకర్, భద్రం మాట్లాడుతూ స్నేహం అంటే కబుర్లే కాదు కష్టం వస్తే ముందు నిలబడటం జరుగుతుందని జోడాల స్నేహితులు పేర్కొన్నారు .

## భారీ ప్రసాద వితరణ

### ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మంచు శివలింగం



**రాజమహేంద్రవరం, వజ్రభారతి, ఫిబ్రవరి 16: (ఎండి నజీర్ అహ్మద్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక గోకవరం బస్టాండ్ శివ జ్యోతి థియేటర్ వద్ద ఎస్ఆర్ కె క్యాటరింగ్, మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధర్ సంయుక్త ఆధ్వర్యంలో భక్తులకు భారీ ఎత్తున అల్పాహారం, ప్రసాదం వితరణ చేశారు. కాకినాడ నుంచి వచ్చిన కళాకారులు తయారు చేసిన మంచు శివలింగాన్ని ఇక్కడ ప్రతిష్టించి పూజలు చేసిన అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.  మంచు శివలింగం తో పాటు కూరగాయలతో ఏర్పాటు చేసిన ఆకృతులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులకు అల్పాహార, ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధరరావు, ఎస్ ఆర్ కె క్యాటరింగ్ అధినేత టి.సతీష్ కుమార్ ప్రారంభించారు. సుమారు 5 వేల మంది భక్తులు బారులు తీరి స్వామివారి ప్రసాదం అల్పాహారాన్ని స్వీకరించారు. వాసంశెట్టి మాట్లాడుతూ ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా ఈ విధంగా మహాశివరాత్రి రోజున భక్తులకు సేవ చేసుకునే కార్యక్రమం రావడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

# ఎస్సీ/ ఎస్టీ గృహాలకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన వెలుగులు

### ఎస్సీ, ఎస్టీ గృహాలకు నూరు శాతం సబ్సిడీతో సోలార్ ప్యానల్స్ అమరిక

### ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు నూరు శాతం రాయితో పీఎం సూర్య ఘర్ సోలార్ ప్యానల్స్ అమరిక పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**తాడేపల్లిగూడెం (నీలాద్రిపురం): వజ్రభారతి, ఫిబ్రవరి 16.:** ఎస్సీ ఎస్సీ వర్గాల  గృహాలకు పీఎం సూర్య ఘర్ పథకం కింద నూరు శాతం సబ్సిడీతో అమలు చేస్తున్న సోలార్ ప్యానల్స్ అమరిక కార్యక్రమాన్ని సోమవారం జిల్లాలో మొట్టమొదటిగా  తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు.  ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, దీనిలో భాగంగా పీఎం సూర్య ఘర్ యోజన పథకం ద్వారా మరొక సంక్షేమాన్ని నూరు శాతం సబ్సిడీతో అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.  దీనిలో భాగంగా జిల్లాలో మొట్టమొదటిగా నేడు నీలాద్రిపు రంలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మన ముఖ్యమంత్రికి టెక్నాలజీ అంటే చాలా ఇష్టము అని, టెక్నాలజీ గ్రామాలకు కూడా అందించే లక్ష్యంతో ఈ విధంగా  సోలార్ ప్యానల్స్  ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అందరికీ చేరవేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.  గత ఒకటిన్నర సంవత్సరంగా జిల్లాలో ఉన్న కుటుంబాలకి సబ్సిడీపై సోలార్ ఎనర్జీని పియం సూర్య ఘర్ ద్వారా ప్రతి ఇంటికి సబ్సిడీతో  ప్యానల్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా అన్నారు. వారు వినియోగించుకున్న విద్యుత్ పోను గ్రిడ్జ్ కు అందించిన దానికి మిగిలిన మొత్తాన్ని వారి ఖాతాలో జమ చేయడం కూడా జరుగుతుందన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో మన జిల్లాలో ఇప్పటి వరకు సుమారు  5 వేల గృహాలకు మాత్రమే కనెక్షన్లను ఇవ్వడం జరిగింది అన్నారు.  అలాగే ఎస్సీ ఎస్టీ



లబ్ధిదారులకు నూరు శాతం సబ్సిడీపై ఈ ప్రాజెక్ట్ అమలులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో తొలి విడతలో సుమారు 22,855 ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు రూ.260.18 కోట్ల రూపాయలు విలువ కలిగిన 2 కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ అమర్చడం జరుగుతుందని తెలిపారు. 60 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ద్వారా సబ్సిడీ అందిస్తున్నదని,  మిగిలిన మొత్తం ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వడం జరుగుతుం దన్నారు.  తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 8,403 మంది ఎస్సీ, ఎస్టీ కుటుంబాల లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వీరిలో తొలి విడతగా 3,273 కుటుంబాలకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.  మిగిలిన 6,546 కుటుంబాలకు దశలవారీగా ఈ9 పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎంత పని చేసినా అధికారులు దాన్ని అమలుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని, నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ సహకారం ఎంతో విలువైనదని కొనియాడారు. పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు రూ.1.80 లక్షల విలువైన సోలార్ ప్యానల్స్ ను నూరు శాతం సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు కరెంట్ ను కొనుక్కోకుండా సోలార్ ప్యానల్స్  ఉచితంగా అందించడంతో ఉచిత విద్యుత్తును పొందగలుగుతారు అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎస్సీ, ఎస్టీ సోదరులు పట్ల ఉన్నటువంటి అభిమానాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సోదరులకు ఉన్నటువంటి విదేశీ అంబేద్కర్ విద్యను, ఎస్సీ,ఎస్టీ  సబ్సిడీ లోన్స్ అందించకపోయిన నేడు కూటమి ప్రభుత్వం అందించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ,  మిమ్మల్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి ఆలోచనతో ఒక్కొక్క లబ్ధిదారులకు రూ.1.20 ఖర్చుచేసి ఈ పథకాన్ని అమలు చేయడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. అలాగే బడ్జెట్ కేటాయింపుల్లో కూడా బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషారాణి, ఆర్డిఓ ఖతిబ్ కౌసర్ భానో, టైలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకాశం స్వామి, తహసిల్దార్ రాజరాజేశ్వరి, సర్పంచ్ లక్ష్మణరావు, జడ్పిటిసి ఆంజనేయులు, ఎంపీపీ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శేషు లత, కూటమి నాయకులు ఈతకోట తాతాజీ, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసల కొండ, సాలూరు వెంకటేశ్వరరావు, కే రామారావు, తదితర స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల పైనే ఆధారపడ్డ రాష్ట్ర బడ్జెట్



**జగ్గంపేట,వజ్రభారతి,ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో,ఫిబ్రవరి,16:-** అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అప్పులపైనే ఆధారపడినట్లు ఉందని బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామం తన నివాసం నుండి  మీడియాతో మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరానికి ఆర్థిక మంత్రి వయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ విధంగా ఉంది అంటే కాకి లెక్కల వలె ఉందన్నారు.  నిబద్ధత లేకుండా అటు రైతులకు గాని,  జల వనరులకు కానీ కానీ, ఇటు సంక్షేమానికి కానీ నిధులు కేటాయింపులు ఎక్కడ కానరావడం లేదన్నారు.  3.32 లక్షల కోట్లు బడ్జెట్ ను అంకెల గారడీతో మసిబూసి మారేడుగాయి చేసే ప్రయత్నం చేశారని ఎద్దేవ చేశారు. అవి కూడా కేంద్ర ప్రభుత్వం అప్పులు పై ఆధారపడి ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టారు ఉత్తరాంధ్రకు 469 కోట్లు కేటాయించారు ఈ కేటాయింపులు ఏ ఏ శాఖకు ఎంత అని నిబద్ధత లేకుండా సాంఘిక సంక్షేమానికి అసలు ఆ మాటే ఊసే ఎత్తలేదు ఇలా ఏ రంగంలో చూసుకున్న ఈ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను మసిబూసి మారేడు గా చేసే విధంగా ఉందే తప్ప ఎవరికీ కూడా ఉపయోగకరంగా లేదని ఇటువంటి బడ్జెట్ను నేను ఎప్పుడూ చూడలేదని ప్రజల యోగక్షేమాలను గాలికి వదిలేసి సట్టా సభల్లో కూడా ప్రజలకు ఉపయోగపడే వాదాల్లో చేసుకోకుండా ఎవరికివారు స్వప్రయోజనాల కోసం జరిగిన సమావేశాల్లో ఎక్కడా కూడా ఈ రాష్ట్ర ప్రజల యోగక్షేమాల కోసం గానీ సంక్షేమం కోసం గానీ మాట్లాడిన దాఖలు ఎక్కడ కనబడలేదని చూపు ఒకరిపై ఒకరు తిట్టుకోవడానికి టైం సరిపోతుందని ఇటువంటి బడ్జెట్ను ప్రవేశపెట్టేటప్పుడు ఈ రాష్ట్ర ప్రజలకు మనం ఏం చేస్తున్నామని మంచి దృఢ సంకల్పంతో పనిచేయాలని ఈ సందర్భంగా బహుజన సమాజ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు అన్నారు





## రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమం.

**తాళ్లపూడి, వజ్ర భారతి ఫిబ్రవరి 16:** ఏపీ జేఏసీ అమరావతి పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం గ్రామ రెవెన్యూ అధికారులు మరియు వీఆర్ఏలు గ్రామ సర్వేయర్లులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. సమయపాలన మరియు పని ఒత్తిడి ప్రయారిటీ లేని పనులు వన్ బై వన్ కాకుండా రకరకాల పనులు టైం సంబంధం లేకుండా పై అధికారులు వి.ఆర్.ఓ లను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని పేర్కొంటూ సోమవారంనల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని తాసిల్దార్ కార్యాలయాల  వద్ద మధ్యాహ్నం లంచ్ సమయంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని అన్నారు. ఇదే విషయం పై గతంలో సీసీఎల్ కు, ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చామని, దానిపై ఏ విధమైన చర్య తీసుకోని కారణం గా, ఫిబ్రవరి 19 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయి అని తెలియ చేశారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే వర్క్ టు రూల్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

# దేవీచౌక్‌లో భక్తి శ్రద్ధలతో లక్ష కుంకుమ పూజలు





**రాజమహేంద్రవరం, వజ్రభారతి , ఫిబ్రవరి: (ఎండి నజీర్ అహ్మద్):** దేవీచౌక్ సత్య రెస్టారెంట్ ఎదురుగా ఆదిమూలం రామకృష్ణ, లక్ష్మీ పద్మజ దంపతుల ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష గాజులు, లక్ష కుంకుమ, లక్ష పసుపు, లక్ష పుష్పాలు, లక్ష ఫలాల నోము కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిమూలం రామకృష్ణ, లక్ష్మీ దంపతులతో పాటు కొత్త వారి కుటుంబం, యలమర్తి వారి కుటుంబ సభ్యులు, మురళీ ఎంటర్ ప్రైజెస్ యాజమాన్యం, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శివ పార్వతులకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం మహిళలకు గాజులు, కుంకుమ, పసుపు, పుష్పాలు, పండ్లు పంపిణీ చేసారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి పెద్దఎత్తున భక్తులు రావడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేసారు.

## మానవతా ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు....





**తాళ్లపూడి, వజ్ర భారతి ఫిబ్రవరి 16:** మానవత సేవ సంస్థ తాళ్లపూడి శాఖ ఆధ్వర్యంలో వంగళవారం అన్నదేవరపేట గ్రామం లో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ క్యాంప్ లో వివిధ రోగాలకు వైద్య పరీక్షలు చేసి మందులు కూడా అందిస్తారని, ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు. ఈ క్యాంప్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు జరుగుతుందని




## చైతన్య విద్యాసంస్థల్లో జోనల్ క్రీడా పోటీలు ప్రారంభం

**రాజమండ్రి, వజ్రభారతి,ఫిబ్రవరి 16:(ఎండి నజీర్ అహ్మద్):** మొరంపూడి లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో 2025-26 సంవత్సరానికి జోనల్ క్రీడా పోటీలు సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. సంస్థ నిర్వాహకులు యలమంచిలి శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు సమాన ప్రాధాన్యం కలిగినవని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులను క్రీడల వైపు దారితీసి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడం లక్ష్యమని తెలిపారు.ముగింపు వేడుక,ముగింపు కార్యక్రమానికి రాజమండ్రి అదనపు పోలీసు అధికారి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు క్రమశిక్షణ, సమయపాలన, జట్టు భావన పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల విద్యా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

## వైభవంగా శివరాత్రి ఆలయ నృత్యోత్సవం



**రాజమహేంద్రవరం, వజ్రభారతి , ఫిబ్రవరి 16:(ఎండి నజీర్ అహ్మద్):** నటరాజ పీఠంలో నర్తనయోగి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ఆచార్యత్వంలో 43వ మహాశివరాత్రి నృత్యోత్సవం శైవాగమ శాస్త్ర రీతిలో వైభవంగా జరిగింది. విశేష సంఖ్యలో నటరాజ నృత్యనికేతన్ తల్లితండ్రులు, నృత్యవిద్యార్థిని, విద్యార్థులు, సప్పా వారి అభిమానులు పాల్గొని నటరాజేశ్వరునికి లింగమూర్తికి, మధు, క్షీర, నారికేళ జలాలతో, పంచామృతాలతో స్వయంగా అభిషేకాలు చేసుకున్నారు. తీపి పదార్థాలు, పండ్లు, ఫలాలతో నివేదనలు చేసారు. అనంతరం సప్పా వారి శిష్యులు శైవాగమ రీతిలో వినాయక స్తోత్రం, శివకైవారం, శ్రీశైల శబ్దం, చిదంబర నటరాజ కౌతం, శివ పంచాక్షరీ వంటి ప్రాచీన హైందవ ఆలయ ఆగమ నృత్యారాధనం చేసారు. సప్పా దుర్గా ప్రసాద్ వేత మంత్రోచ్ఛారణలతో అభిషేకాలు నిర్వర్తించారు. అనంతరం అందరికీ ప్రసాదాలు పంచారు. నటరాజ నృత్య నికేతన్ తల్లితండ్రుల సంఘ అధ్యక్షులు రాజేష్ ఖన్నా, కార్యదర్శి డి.శ్రీనివాస్, డాక్టర్లు కవిత, సుష్మ, నరేంద్ర చౌదరి, దిలీప్ చౌదరి, పోలీస్ అధికారి సత్యనారాయణ, కుమార్ తదితరులు సకుటుంబంగా అభిషేకాలు చేసారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు..పాల్గొన్నారు.

## పెన్షన్ ఇవ్వకుంటే పోరాటమే....

### జై భీమ్ రావ్ భారత్ పార్టీ: జిల్లా అధ్యక్షుడు తంతటి కిరణ్ కుమార్

**ప్రత్తిపాడు వజ్రభారతి ప్రతినిధి. ముఖే.వీరబాబు ఫిబ్రవరి :- 16 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి సుమారు 20 నెలల కాలం పూర్తయినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయకపోవడం అత్యంత దురదృష్టకరం మరియు ప్రజావ్యతిరేక చర్యగా భావించాల్సి వస్తోంది.ప్రత్యేకంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు మరియు



ఇతర అర్హులైన వర్గాలు పెన్షన్ మీదే ఆధారపడి జీవిస్తున్నప్పటికీ, కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల వారు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీవన వ్యయం రోజురోజుకు పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేద ప్రజలు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితికి చేరుకున్నారు.పెన్షన్ అనేది దయాదాక్షిణ్యం కాదు, అర్హులైన పౌరుల హక్కు. ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం పట్ల బాధ్యత ఉండాల్సిందే. అయినప్పటికీ, ఇప్పటివరకు ఈ అంశంపై స్పష్టమైన చర్యలు లేకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది.అందువల్ల, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి,అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి న్యాయం చేయాలని, పెన్షన్ మంజూరులో జరుగుతున్న ఆలస్యానికి కారణాలు వెల్లడించాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము. ఈ ప్రకటనకు ప్రభుత్వం స్పందించకపోతే, జై భీమ్ రావ్ భారత్ పార్టీ తరఫున ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేపట్టాల్సి వస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము.కావున, ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము.

# సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక



కొలువుదీరిన నూతన పాలకవర్గం



### చైర్మన్ గా నకీర్తి జనార్ధన్ వైస్ చైర్మన్ గా వంగేటి ప్రతాప్ రెడ్డి

**జిన్నారం మున్సిపల్ వజ్రభారతి న్యూస్ ఫిబ్రవరి 16 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం పురపాలక సంఘంలో రాజకీయ అనిశ్చితికి తెరపడుతూ నూతన పాలకవర్గం కొలువుదీరింది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్, నాకీర్తి జనార్ధన్, వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఎన్నికల ప్రక్రియ అంతా అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా సాగగా, ప్రధాన పదవులకు పోటీ లేకుండా ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నిక కావడం విశేషం.

**యాట జనార్దన్ ఏకగ్రీవ ఎన్నిక**

అధికృత అధికారి అఖిలేష్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కీలక సమావేశానికి మున్సిపాలిటీలోని వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా ఎన్నికైన 20 మంది వార్డు సభ్యులతో అధికారులు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన చైర్మన్ ఎన్నికలో జనార్దన్ పేరును సభ్యులు ప్రతిపాదించారు. సమావేశానికి హాజరైన 14 మంది సభ్యులు ఈ ప్రతిపాదనకు పూర్తి మద్దతు తెలపడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు.

**వైస్ చైర్మన్‌గా వంగేటి ప్రతాప్ రెడ్డి**

అదేవిధంగా వైస్ చైర్మన్ పదవికి జరిగిన ఎన్నికలో వంగేటి ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు ముగియడంతో మున్సిపల్ కార్యాలయం వెలుపల మద్దతుదారులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు పూలమాలలు వేసి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ జనార్దన్ మాట్లాడుతూ.. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిన్నారం మున్సిపల్ పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. "మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారం,అంతర్గత రహదారుల నిర్మాణం, పారిశుధ్యం వీధి దీపాల వంటి మౌలిక వసతుల మెరుగుదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తాం. అందరి సహకారంతో జిన్నారం మున్సిపల్ ను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం"అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ వంగేటి ప్రతాపరెడ్డి కూడా పట్టణ పురోగతిలో చైర్మన్‌కు పూర్తి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ఘట్టంతో జిన్నారం మున్సిపాలిటీలో కొత్త రాజకీయ అధ్యాయం మొదలైంది. పరిశ్రమల ప్రాంతమైన పటాన్చెరు సమీపంలో ఉన్న ఈ మున్సిపాలిటీకి నూతన నాయకత్వం రావడంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మ కుటుంబ సమేతంగా దర్శనం

**పిఠాపురం,వజ్రభారతి,ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో, ఫిబ్రవరి, 16:-** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే వర్మ కుటుంబ సమేతంగా శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంను దర్శించుకున్నారు. పాదగయ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పిఠాపురంలో స్వామివారిని భక్తి శ్రద్ధలతో సేవించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. మహాశివరాత్రి సందర్భంగా లక్షలాది మంది భక్తులు దర్శనార్థం విచ్చేస్తున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్కువ సమయంలో దర్శనాలు కలిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ ధర్మదాయ శాఖ, పోలీసు శాఖ, మున్సిపల్ సిబ్బంది మరియు అధికారులు 24 గంటలు సేవలు అందిస్తున్నారని ఆయన ప్రశంసించారు. అలాగే శ్రీ శ్రీ శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి ఆశీస్సులు పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు బొజ్జా సతీష్, మాజీ ఆలయ చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాశ్, టౌన్ జనరల్ సెక్రటరీ కోరుప్రోలు శ్రీనివాస్, కౌన్సిలర్లు అల్లవరపు నగేష్, కోళ్ళ బంగారు బాబు, రాయుడు శ్రీను, నాయకులు సురవరపు సుబ్బారావు, పొన్నాడ గంగాభవాని, అద్దూరి శ్రీనివాస్, ఓరుగంటి రమేష్, పోలిమేరు ప్రకాష్, కరణం సాయిబాబా, దాసం ప్రసాద్, కాదా రాజు, నందిగామ వెంకటరత్నం, గౌతు చక్రం, కర్నాసుల రాజ, గొడుగుల సూరిబాబు, గొర్ల నాగార్జున, వెదురపాక గాయత్రి, వాసంశెట్టి సూరిబాబు, చింతపల్లి రాజు, నాలం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఓ,వీఆర్ఏ సర్వేయర్,ల పని భారం తగ్గించాలంటూ జేపీసీ ఆధ్వర్యంలో నిరసన



**ఏలేశ్వరం,వజ్రభారతి,ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో,ఫిబ్రవరి, 16:-** ఏలేశ్వరం మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విఆర్ఓ విఆర్ఏ సర్వేయర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ సబ్యులు కిషోర్, సత్యరావు,వాసు, ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వీఆర్వోల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలుచేశారు.వీఆర్వోలు సర్వేయర్లు, వీఆర్ఏలు సమస్యలు వెంటనే పరిష్కారించాలని నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్వో కిషోర్ మాట్లాడుతూ వీఆర్వో వీఆర్ఏ సర్వేయర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. వీఆర్వో వీఆర్ఏ సర్వేలకు డిడిఓ గా స్థానిక ఎమ్మార్వో నియమించాలని కోరారు. పలు మండల ఉన్నతాధికారుల పని భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన చెందారు. మేము ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు. పనికి మేము వ్యతిరేకం కాదని మాకు పని నిర్దేశించేది ఒక్కరే అయి ఉండాలని వారన్నారు.అమరావతి జాయింట్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు రేపు ఎల్లుండి ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మా న్యాయమైన సమస్యను పరిష్కరించని ఎడల మార్చి ఒకటవ తేదీ నుండి మా ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అవసరాల కిషోర్, అధ్యక్షులు కొట్టేటి సత్యారావు, సెక్రటరీ రొంగల శ్రీను,డివిజన్ ఈసి సభ్యులు మద్దిల వాసు, కాసాని అనిల్ అప్పికొండ వరప్రసాద్, వీఆర్వోలు మణికంఠ, బాలరాజు, భారతి, లక్ష్మణరావు, రమణ, సూర్యా ప్రకాష్, లక్ష్మణ, షేక్ దాదా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకమునకు రూ. 1,00,225/- విరాళం

అన్నవరం వజ్రభారతి ప్రతినిధి.ముఖే. వీరబాబు ఫిబ్రవరి :- 16: ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతిరోజు జరుగుచున్న నిత్య అన్నదాన పథకమునకు తాడేపల్లిగూడెం వాస్తవ్యులు వేమవరపు వెంకట రామారావు వెంకట సత్య పద్మప్రియ ఆలయ కార్య నిర్వహణ అధికారి చేతులకు రూ. 1,00,225/-( ఒక లక్ష రెండు వందల ఇరవై ఐదు రూపాయలు ) ఇచ్చినారు ప్రతి సంవత్సరం దీనిపై వచ్చి వడ్డీతో వేమవరపు వెంకట రామారావు వెంకట సత్య పద్మ ప్రియ పేరు మీద సెప్టెంబర్ 25న భక్తులకు అన్నదానం జరిపించవలసిందిగా కోరారు దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు





## 10 వేల మంది భక్తులకు మహా అన్నసమారాధన

**రాజమహేంద్రవరం , వజ్రభారతి, ఫిబ్రవరి:(ఎండి నజీర్ అహ్మద్):** నల్లమందు సందు వర్తకులు, ఫ్రెండ్స్ సర్కిల్, గంటాలమ్మ గుడి వీధి వర్తకుల ఆధ్వర్యంలో 19వ మహాశివరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి పరమ శివుడికి ప్రత్యేక విశిష్ట పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ ఎత్తున మహా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు రౌతు సూర్య ప్రకాశరావు ప్రారంభించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. సుమారు 10 వేల మందికి అన్నదానం చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దొండపాటి జయ సింహ బాబు, దొండపాటి సత్యంబాబు, వాకచర్ల కృష్ణ, నీలలం గణపతి, మామిడిపల్లి రామ కృష్ణ, బెంగాళి బాబీ, కమిటీ తరపున అందనాపల్లి సత్యనారాయణ, మాకాని లక్ష్మణరావు, ఆటో శ్రీను, జున్నూరి దొరబాబు, కె.హరి, ఆళ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కూటమి ప్రభుత్వం కాపాడుతుందని ప్రజల్లో విశ్వాసం

**రాజమహేంద్రవరం, వజ్రభారతి , ఫిబ్రవరి 16:(ఎండి నజీర్ అహ్మద్):** మహా శివరాత్రిని పురస్కరించుకుని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గోదావరి గట్టున ఉన్న మార్కండేయేశ్వర స్వామి ఆలయంలో శివుడిని , అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలు... ఆయురారోగ్యాలతో ఉండేలా దివించాలని స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం అక్కడ భక్తుల కోసం ఏర్పాటు చేసిన స్వామి వారి ప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ



రాజమహేంద్రవరంలో మహాశివరాత్రి మహోత్సవాలకు ఊహించినదానికంటే భక్తులు తరలివచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేసిన ఎండోమెంట్ కమిటీలు, స్థానిక నాయకత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్ధవంతంగా సేవలు అందిస్తున్నారని అభినందించారు. పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఇదొక ట్రయల్ రన్ కింద ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ తో సీసీకెమెరాలు పెట్టి, ఘాట్ లో ఎన్ని నిమిషాల్లో స్నానం ఆచరించి వచ్చారో తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేసామని, పిల్లలు ఎక్కడైనా మిస్ అయితే స్కాన్ ద్వారా గుర్తించే టాగ్స్ వేయించామని, కమాండ్ కంట్రోలు రూమ్ లో పక్కా ఏర్పాట్లతో మహా శివరాత్రి ఉత్సవం చాలా బాగా జరుగుతోందని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. భక్తులు కూడా ఏర్పాట్లపై ఆనందం వ్యక్తంచేస్తూ మెసేజ్ లు పెడుతున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాట్లపై నమ్మకంతో భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారని ఆయన పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుతుందన్న నమ్మకం కూటమి ప్రభుత్వంపై ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాటుచేసిన ఎండోమెంట్ కమిటీలకు, కూటమి సభ్యులకు, కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి, జాంపేట శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి, సారంగాధరేశ్వర స్వామి ఆలయం దగ్గర మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు. టినగర్ లో ప్రసాద వితరణ, కాస్మోపాలిటన్ క్లబ్ దగ్గర ప్రసాదం పంపిణీ, లింగంపేట వినాయక గుడి దగ్గర, మూలగొయ్యి సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ రోడ్డులో, చింతాలమ్మ ఘాట్ దగ్గర, 39వ వార్డు కృష్ణానగర్ ఆంజనేయ స్వామి గుడి దగ్గర, దేవీచౌక్ పశువుల ఆసుపత్రి దగ్గర, 31వ వార్డు అశోక థియేటర్ దగ్గర అన్నదాన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వాసు పాల్గొని, అన్నప్రసాదం వితరణ చేసారు. దేవిచౌక ఆదిమూలం వారి పసుపు కుంకుమ వేడుకలో పాల్గొన్నారు. ఆయా ఆలయ కమిటీల సభ్యులు, టీడీపీ నాయకులు ఆయన వెంట ఉన్నారు

## హిందూ పదం వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని డిమాండ్

**రాజమహేంద్రవరం, వజ్రభారతి ఫిబ్రవరి 16 :(ఎండి నజీర్ అహ్మద్):** హిందూ పదంపై ఇటీవల వచ్చిన వ్యాఖ్యల నేపథ్యంలో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. పార్టీ స్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్



మాట్లాడుతూ, ఆ వ్యాఖ్యలు హిందూ సమాజ భావాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. హిందూ పదం పవిత్రతను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.దేశంలో మత సామరస్యాన్ని భంగం కలిగించే విధంగా,ఎలాంటి ,వ్యాఖ్యలు,చర్యలు,ఉండకూడదని మేడా శ్రీనివాస్ తెలిపారు. హిందూ సమాజానికి బాధ కలిగించిన వ్యాఖ్యలపై సంబంధిత వ్యక్తులు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు.భారతదేశం లౌకిక దేశమని, అన్ని మతాల పట్ల పరస్పర గౌరవం ఉండాలని ఆయన అన్నారు. యువత చారిత్రక విషయాలను సమగ్రంగా తెలుసుకుని సామాజిక ఐక్యతకు,తోడ్పడాలని,సూచించారు.ఈ సమావేశానికి పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. సమావేశంలో డి.వి. రమణమూర్తి, సిమ్మా దుర్గారావు, దుద్దే సురేష్, వర్ధనపు శరత్ కుమార్, దుద్దే త్రినాద్, వాడపల్లి జ్యోతిష్, గుడ్ల దుర్గా ప్రసాద్, వల్లి శ్రీనివాసరావు, యర్రా బాలమురళీకృష్ణ, బసా సోనియా, మేకల కిరణ్ కళ్యాణ్, చల్లా సాంబశివరావు, మాసా అప్పాయమ్మ, చల్లా వంశీ, ఎస్.కే. బాబీ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మున్సిపాలిటీ లో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

### చైర్మన్ గా జూపల్లి శశికళ అమ్మ.. వైస్ చైర్మన్ గా జూపల్లి రమేష్ బాబు

### ముఖ్య అతిథిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

### ప్రజా సంకల్పానికి నూతన దిశ అని పలువురు ముఖ్య నాయకుల మాట







**అశ్వారావుపేట, వజ్ర భారతి, ఫిబ్రవరి 16:** అశ్వారావుపేట మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈరోజు అత్యంత ఘనంగా జరిగింది. పట్టణ ప్రజల హర్షధ్వానాల మధ్య మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. మున్సిపల్ చైర్మన్‌గా జూపల్లి శశికళ అమ్మ బాధ్యతలు స్వీకరించగా, వైస్ చైర్మన్‌గా జూపల్లి రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కౌన్సిలర్లు కూడా తమ పదవులకు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నా రు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, “అశ్వారావుపేట అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేస్తాం. ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి నిదర్శనం” అని పేర్కొన్నారు. చైర్మన్ జూపల్లి శశికళ అమ్మ మాట్లాడుతూ, “ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందిస్తాం” అని హామీ ఇచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు “పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం” అని స్పష్టం చేశారు.ప్రమాణ స్వీకార వేడుక అనంతరం నూతన పాలకవర్గానికి శుభాకాంక్షల వెల్లువ ఎగిసిపడింది. అశ్వారావుపేటలో కొత్త ఉత్సాహం, అభివృద్ధి దిశగా బలమైన అడుగులు పడుతున్నాయని ప్రజలు అభిప్రాయపడ్డారు.

## వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి పారిపోతున్నందుకు విచారిస్తున్నాము

### ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

పోడూరు ఫిబ్రవరి 16. వజ్ర భారతి ప్రతినిధి (కొట్టి రామం) అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్న వైసీపీ ఎమ్మెల్యేలు 11 మంది అసెంబ్లీలో కొద్ది నిమిషాల పాటు ఉండి ఎందుకు పారిపోతున్నందుకు విచారిస్తున్నామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం కొమ్మిచెక్కాలలో ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఆ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను అసెంబ్లీలో చర్చించ వలసిన వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఎందుకు వెళ్ళిపోతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. ప్రభుత్వ పాలన గురించి ప్రభుత్వ పాలనపై బయట ఏం మాట్లాడుతున్నారో అసెంబ్లీలో జగన్మోహనరెడ్డి నాయకత్వంలో అదే మాట్లాడమని చెబుతున్నామని అవసరమైతే అడిగిన వాటికి సమాధానం చెబుతామన్నారు. అసెంబ్లీ లో ఏమన్నా మాట్లాడితే గత ప్రభుత్వంలో చేసిన తప్పులపై నిలదీస్తారన్న భయంతోనే వారు అసెంబ్లీలో ఉండడానికి భయపడుతున్నారని ఎమ్మెల్యే పితాని పేర్కొన్నారు గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలోనూ సంక్షేమం తప్ప అభివృద్ధి లేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సంక్షేమం అభివృద్ధి పనులకు సమాంతరంగా ప్రాధాన్యతనిస్తూ ముందుకు నడుస్తున్నదన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం తో పాటు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాలకు మేలు జరిగేలా ప్రజాహిత బడ్జెట్ ను



రూపొందించడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వం రూ 40వేల కోట్ల రూపాయలు అప్పులు వదిలి వెళ్లిందని జగన్మోహన్ రెడ్డికి అంకెలు కూడా తెలియవని ఎమ్మెల్యే పితాని పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులంటూ అమరావతితో మూడుముక్కలాట ఆడారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఊసే లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం 2028 నాటికి అమరావతి రాజధాని నిర్మాణం పూర్తిస్థాయిలో చేయడానికి ప్రయత్నిస్తున్న దన్నారు పోలవరం నిర్మాణము పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజారంజక పాలనతో ముందుకు సాగుతున్నదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించటం వలన ఆటో డ్రైవర్లు కొంత ఇబ్బంది పడుతున్నారని వారికి 1500 రూపాయలు వంతున మంజూరు చేసి ఇవ్వటం జరిగిందని తెలిపారు. సిద్ధాంతాలకు కట్టుబడి పరిపాలన పరంగా ఆలోచన పరంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చక్కటి పరిపాలన అందిస్తున్నదన్నారు.రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్నివిధాలా ఉపయోగ పడేలా చూస్తున్నామన్నారు. కాలువలు బాగు చేయడానికి సాగు నీరు సక్రమంగా అందించడానికిప్రభుత్వం పునర్జీవనం పోసిన నీటి సంఘాలు కృషి చేస్తున్నాయన్నారు. 2027 లో జరిగే పుష్కరాలకు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో పెద్ద ఎత్తున చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదన్నారు. ఇందులో బాగంగా గ్రామంలో ఉండే దేవాలయాలు మరమ్మతులకు సుమారు 5 లక్షల నుండి 20 లక్షల వరకు ఇవ్వడానికి పుష్కరాల నిధులు 500 కోట్లు కేటాయించిందన్నారు. గ్రామాల్లో రామాలయాలు శివాలయాలు మరమ్మత్తులు కొన్ని పునర్నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో లోపాలు ఉంటే ప్రజల తరపున వచ్చి చర్చించమని వైసీపీ ఎమ్మెల్యే లకు చెపుతున్నమని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. పోడూరు, ఆచంట పెనుగొండ పెనుమంట్ర మండలాల టీడీపీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.జ



## మహా శివరాత్రి వేడుకల్లో పట్టిసీమ క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం

### రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు

### స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు

**ఏలూరు (వజ్ర భారతి) పిబ్రవరి16:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వీరేశ్వర స్వామి ఆలయంలో భక్తి పారవశ్యం నెలకొంది. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ కుటుంబ సమేతంగా పట్టిసీమకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర దినమని పేర్కొన్నారు. భక్తి మార్గంలో నడిచే ప్రతి ఒక్కరిపై స్వామివారి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ ఈవో సిహెచ్ లక్ష్మి, శాప్ డైరెక్టర్ జగదీశ్వరి మరియు విజయ నాయక్ దంపతులను సాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జేష్ఠ రామకృష్ణ, పట్టిసీమ నాయకులు మాదేపల్లి కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు పూడి సత్యనారాయణ, హరి, జనసేన నాయకులు లోవిశెట్టి వీరబాబు, నంగినిడి సత్యనారాయణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి మాదేపల్లి అచ్చన్న దొర, రామానుజపురం గ్రామ కమిటీ అధ్యక్షులు యర్రమళ్ళ రాజు, కొయ్యలగూడెం ఎమ్మార్వో నల్లిమిల్లి నాగరాజు, వీఆర్వో సుబ్బారావు, మీడియం కన్నపరాజు దొర, పోతరాజు నరేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో శ్రీ జగదాంబ అమ్మవారి 69వ వార్షికోత్సవాలు

### ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




**జీలుగుమిల్లి (వజ్ర భారతి) ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఫిబ్రవరి 16:** ఆంధ్ర-- తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన జీలుగుమిల్లి ప్రధాన కూడలిలో వెలసి ఉన్న శ్రీ జగదంబ అమ్మవారి 69వ వార్షికోత్సవ మహోత్సవాలను ఫిబ్రవరి 23వ తేదీ సోమవారం నుండి ఘనంగా నిర్వహించనున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.ఉత్సవాలకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయం బర్రింకపాడులో ఆవిష్కరించారు. అమ్మవారి వార్షికోత్సవాలు ప్రతి సంవత్సరం భక్తి, శ్రద్ధలతో పాటు ప్రాంతీయ సాంప్రదాయాల ప్రతిబింబంగా వైభవంగా జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. భక్తుల సౌకర్యానికి ప్రత్యేక ఏర్పాట్లుఈ 69వ వార్షికోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అలంకరించి ప్రత్యేక పూజలు, మహా అభిషేకాలు, కుంకుమార్చనలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయడంతో పాటు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, హరినామ సంకీర్తనలు, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.గ్రామీణ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాలు వంటి మౌలిక సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, వాలంటీర్ల బృందాలతో పటిష్ట భద్రతా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.నియోజకవర్గ ప్రజలు, అమ్మవారి భక్తులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, ఉత్సవ ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, చిర్రి కృష్ణయ్య, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఓ,వీఆర్ఏ సర్వేయర్,ల పని భారం తగ్గించాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన

**ఏలేశ్వరం,వజ్రభారతి,ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో,ఫిబ్రవరి, 16:-** ఏలేశ్వరం మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విఆర్ఓ విఆర్ఏ సర్వేయర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ సబ్యులు కిషోర్, సత్యరావు,వాసు, ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వీఆర్వోల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలుచేశారు.వీఆర్వోలు సర్వేయర్లు, వీఆర్ఏలు సమస్యలు వెంటనే పరిష్కారించాలని నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్వో కిషోర్ మాట్లాడుతూ వీఆర్వో వీఆర్ఏ సర్వేయర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. వీఆర్వో వీఆర్ఏ సర్వేలకు డిడిఓ గా స్థానిక ఎమ్మార్వో నియమించాలని కోరారు. పలు మండల ఉన్నతాధికారుల పని భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన చెందారు. మేము ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు. పనికి మేము వ్యతిరేకం కాదని మాకు పని నిర్దేశించేది ఒక్కరే అయి ఉండాలని వారన్నారు.అమరావతి జాయింట్ కమిటీ పిలుపుమేరకు ఈరోజు రేపు ఎల్లుండి ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మా న్యాయమైన సమస్యను పరిష్కరించని ఎడల మార్చి ఒకటవ తేదీ నుండి మా ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అవసరాల కిషోర్, అధ్యక్షులు కొట్టేటి సత్యారావు, సెక్రటరీ రొంగల శ్రీను,డివిజన్ ఈసి సభ్యులు మద్దిల వాసు, కాసాని అనిల్ అప్పికొండ వరప్రసాద్, వీఆర్వోలు మణికంఠ, బాలరాజు, భారతి, లక్ష్మణరావు, రమణ, సూర్యా ప్రకాష్, లక్ష్మణ, షేక్ దాదా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు

## అమృత్ 2.0లో రూ.135 కోట్లు



**రాజమహేంద్రవరం, వజ్రభారతి, ఫిబ్రవరి 16:(ఎండి నజీర్ అహ్మద్):** ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమహేంద్రవరం: అమృత్ 2.0 పథకం కింద నగరాభివృద్ధికి రూ.135 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. తిలక్ రోడ్డులోని సమావేశంలో మాట్లాడుతూ గత 20 నెలల్లో వివిధ నిధులతో రూ.250 కోట్ల పనులు పూర్తి చేశామని, మరో రూ.140 కోట్ల పనులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఇంటేక్ బావి, శుద్ధి కేంద్రం, నిల్వ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. మహాశివరాత్రి సందర్భంగా జనసంచారం నియంత్రణకు కృత్రిమ మేధ సాంకేతిక విధానం విజయవంతమైందన్నారు.

క్రీడల ప్రోత్సాహార్థం రూ.14 కోట్లతో అంతర్గత క్రీడా వేదిక నిర్మాణం చేపడుతున్నామని, రానున్న మూడేళ్లలో నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## గడ్డపోతారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా లక్ష్మ గౌని మహేందర్ గౌడ్

పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఫిబ్రవరి 16 రిపోర్టర్: జింక గణేష్ గడ్డపోతారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా లక్ష్మ గౌని మహేందర్ గౌడ్గడ్డపోతారం మున్సిపాలిటీలో వైస్ చైర్మన్‌గా లక్ష్మ గౌని మహేందర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడిన మహేందర్ గౌడ్, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తానని తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రహదారుల నిర్మాణం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, మహేందర్ గౌడ్ నాయకత్వంలో గడ్డపోతారం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.



## జిన్నారం మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ గా ఆది గీత రామకృష్ణ ప్రమాణ స్వీకారం

### నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన రాలకత్వ గ్రామ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్న

**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి న్యూస్ ఫిబ్రవరి 16 రిపోర్టర్ :జింక గణేష్:** జిన్నారం మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్‌గా ఆది గీత రామకృష్ణ ప్రమాణ స్వీకారం జిన్నారం మున్సిపాలిటీ 20వ వార్డు నూతన కౌన్సిలర్‌గా ఆది గీత సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఆమెతో పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రమాణ స్వీకారం అనంతరం ఆది గీత మాట్లాడుతూ,తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చడం తన ప్రధాన



బాధ్యతగా భావిస్తున్నానని, వార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని చెప్పారు. తాగునీటి సరఫరా,రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల,పారిశుధ్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే విధంగా పని చేస్తానని, 20వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొని ఆది గీతకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త కౌన్సిలర్ బాధ్యతలు స్వీకరించడంతో వార్డు అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## హిందూ- ముస్లిం భాయి భాయి

- భైంసా పురపాలక ఎన్నికల సంబరంలో నినాదాలు
- స్వతంత్ర అభ్యర్థులకే పట్టం కట్టిన భైంసా ప్రజానికం
- నాలుగు దశబ్దాల అధిపత్యానికి ముగింపు
- ఏకగ్రీవం అయినా చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ లు



**భైంసా వజ్రభారతి న్యూస్ ఫిబ్రవరి 16 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లాలోని భైంసా పురపాలక సంఘంలో సోమవారం జరిగిన పరోక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లుగా ఎన్నికయ్యారు. ఈ ఫలితాలు గత నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎంఐఎం ఆధిపత్యానికి ముగింపు పలికాయి.నిర్మల్ ఆర్డీఓ రత్న కళ్యాణి, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి తూము దత్తాత్రి ఏకగ్రీవంగా చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. బీబీ కుతిజ సిద్ధికా వైస్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల అనంతరం కౌన్సిలర్లు, అధికారులు నూతన నాయకులను అభినందించారు.పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని నూతన నాయకులు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఎంఐఎం 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 6, కాంగ్రెస్ 1, స్వతంత్రులు 7 స్థానాలు సాధించారు.బీజేపీ, కాంగ్రెస్ మద్దతుతో పాటు ఎమ్మెల్యే ఎక్స్-అఫిషియో ఓటు సహకారంతో స్వతంత్ర కౌన్సిలర్లు చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పీఠాలను కైవసం చేసుకున్నారు. ఇది భైంసా రాజకీయాల్లో కీలక మార్పుగా పరిగణించబడుతోంది.నూతన నాయకుల ఎన్నిక అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద "హిందూ-- ముస్లిం భాయ్ భాయ్" నినాదాలు వినిపించాయి. భైంసా సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని వైస్ చైర్‌పర్సన్ భర్త మిర్జా ఇద్రిస్ బేక్ తెలిపారు. ఇళ్ల అనుమతుల్లో పారదర్శక విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## గుమ్మడిదల మున్సిపాలిటీకి కొత్త నాయకత్వం చైర్మన్గా చిన్న పాపని కుమార్ గౌడ్ వైస్ చైర్మన్గా చిమ్ముల సంధ్య బాధ్యతలు

**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఫిబ్రవరి 16 తెలంగాణ రాష్ట్ర బ్యూరో (డా.ఏర్పుల శ్రీనివాస్):** గుమ్మడిదల మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాధ్యతలు స్వీకరించడంతో పట్టణంలో అభివృద్ధి ఆశలు మరింత పెరిగాయి. మున్సిపల్ చైర్మన్‌గా చిన్న పాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్‌గా చిమ్ముల సంధ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని నింపింది. పదవులు చేపట్టిన అనంతరం చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ, పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి వార్డులో ప్రత్యక్షంగా పర్యటించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, యువతకు అవకాశాలు, పట్టణంలో పరిశుభ్రత మరియు హరిత కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో పారదర్శక పాలన



గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్



వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య

అందించడమే తమ ధ్యేయమని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు కొత్త చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ అభివృద్ధికి ఇద్దరూ సమన్వయంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కొత్త నాయకత్వంతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

## జిన్నారం మున్సిపాలిటీ19 వార్డ్ కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన బ్యాగరి వెంకటేష్

### నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన 19 వార్డు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్న

**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి న్యూస్ ఫిబ్రవరి 16 తెలంగాణ రాష్ట్ర బ్యూరో:** జిన్నారం మున్సిపాలిటీ19 వార్డ్ కౌన్సిలర్ గా బ్యాగరి వెంకటేష్ సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పదవీ ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం బ్యాగరి వెంకటేష్ మాట్లాడుతూ, జిన్నారం మున్సిపల్ పరిధిలో 19వ మున్సిపల్ వార్డు అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని,ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పారదర్శకంగా పని చేస్తానని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం,తాగునీటి సరఫరా,రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని, అన్ని వర్గాల సహకారంతో మున్సిపల్ 19వ వార్డు ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.



జిన్నారం మున్సిపాలిటీ బీజేపీ 19 వ వార్డు కౌన్సిలర్ బ్యాగారి వెంకటేష్ ప్రమాణ స్వీకారం



## జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వంగేటి ప్రతాప్ రెడ్డి

### నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన రెండో వార్డు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్న

**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి న్యూస్ ఫిబ్రవరి 16 తెలంగాణ రాష్ట్ర బ్యూరో:** జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా వంగేటి ప్రతాపరెడ్డి సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పదవీ ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, జిన్నారం పట్టణ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని,ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పారదర్శకంగా పని చేస్తానని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం,తాగునీటి సరఫరా,రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని, అన్ని వర్గాల సహకారంతో పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతాపరెడ్డి నాయకత్వంలో జిన్నారం మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, ప్రజలు అభినందనలు తెలియజేస్తూ కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## జిన్నారం మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా నక్కిర్తి జనార్ధన్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం



**పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఫిబ్రవరి 16 రిపోర్టర్ జింక గణేష్:** జిన్నారం మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా నకీర్తి జనార్దన్ ముదిరాజ్ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ముందుగా ఆయనకు పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం అధికారుల సమక్షంలో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, ప్రజలకు సేవ చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా నకీర్తి జనార్దన్ ముదిరాజ్ మాట్లాడుతూ ---జిన్నారం పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం,తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని వర్గాల సహకారం అవసరమని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమే తన ధ్యేయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన నాయకత్వంలో జిన్నారం మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రమాణ స్వీకారంతో జిన్నారం పట్టణ ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి.కొత్త చైర్మన్ నాయకత్వంలో పట్టణానికి మరింత అభివృద్ధి జరుగుతుందని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# 11 వా వార్డు అభ్యర్థిగా బాధ్యతలు స్వీకరించిన బేలే కృష్ణ

**పటాన్చెరు నియోజకవర్గం వజ్ర భారతి న్యూస్ ఫిబ్రవరి 16 రిపోర్టర్:(జింక గణేష్):**



స్థానిక ప్రజల ఆశీస్సులతో శివానగర్ 11వ వార్డు అభ్యర్థిగా బేలే కృష్ణ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణ స్వీకారం అనంతరం బేలే కృష్ణ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని అన్నారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు."ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పని చేస్తాను. ప్రతి కుటుంబ సమస్యను నా సమస్యగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాను" అని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బేలే కృష్ణ నాయకత్వంలో 11వ వార్డు మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానికులు కూడా ఆయనకు మద్దతు ప్రకటిస్తూ, వార్డు అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.కార్యక్రమం ముగింపులో కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తూ, శుభాకాంక్షలతో కార్యక్రమాన్ని ముగించారు.

# ఎడ్ బిడ్ తండా శివాలయంలో మహాశివరాత్రి పండగ పూజలు



**ముధోల్ వజ్రభారతి న్యూస్ 16 ఫిబ్రవరి మండల రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తండా శివాలయంలో భక్తులు మహా శివరాత్రి పండుగాను పురస్కరించుకొని శివలింగానికి ప్రత్యేక పూజలను చేశారు. ఆలయ పూజారి శంకర్ ఆధ్వర్యంలో వేకువజామున శివలింగానికి పాలు,పువ్వులు బిల్వర్చనతో ప్రత్యేక పూజలను చేసి అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా పూజారి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం ఎడ్ బిడ్ తాండ పంట పొలాల్లో పుట్టగా ఉండి అందులో నాగుపాము ఉండేదని,దీంతో శివలింగం బయట పడినట్లు పూజారి తెలిపారు. అప్పటి నుండి పూజారి శంకర్ శివాలయాన్ని ఏర్పాటు చేయాలని కలలో రావడంతో ఆలయాన్ని గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేశారు. ప్రతి మహా శివరాత్రిన శివాలయంలో శివునికి పూజలను ఎడ్ బిడ్ తాండవాసులు చేసి మహాశివరాత్రిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయానికి వచ్చి శివలింగాన్ని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. కుబీర్ మండలంలోని సోనారి గ్రామానికి చెందిన సాహెబ్ రావు శివాలయానికి గేటును విరాళంగా అందజేశారు. అనంతరం ఉపవాస దీక్షలను చేపట్టిన భక్తులు ఆలయ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని దీక్షలను విరమణ చేశారు.ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీ 18 వ వార్డు అభ్యర్థిగా నర్సంపల్లి రాజిరెడ్డి ప్రమాణ స్వీకారం

పటాన్చెరు నియోజకవర్గం వజ్రభారతి న్యూస్ ఫిబ్రవరి 16 రిపోర్టర్; జింక గణేష్: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అభ్యర్థిగా నర్సంపల్లి రాజిరెడ్డి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా పనిచేస్తానని పేర్కొన్నారు.స్థానిక నాయకులు మాట్లాడుతూ, రాజిరెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని, ఆయన నాయకత్వంలో 18వ వార్డు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరై అభినందనలు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా నిబద్ధతతో పనిచేస్తానని రాజిరెడ్డి మరోసారి స్పష్టం చేస్తూ, వార్డు అభివృద్ధికి అందరి సహకారం కావాలని కోరారు.వార్డు అభివృద్ధే లక్ష్యం... ప్రజాసేవే ధ్యేయం అని నర్సంపల్లి రాజిరెడ్డి ప్రకటించారు.



# బాసర ఆర్జీయూకేటీలో '3డీ ప్రింటింగ్ అండ్ డిజైన్' ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

బాసర ఆర్జీయూకేటీలో '3డీ ప్రింటింగ్ అండ్ డిజైన్' ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

బాసర వజ్రభారతి న్యూస్ 16 ఫిబ్రవరి నియోజకవర్గ రిపోర్టర్: **బాసర వజ్రభారతి న్యూస్ 16 ఫిబ్రవరి నియోజకవర్గ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా బాసర మండలం కేంద్రంలోని ఆర్జీయుకేటిలో నేషనల్ సెంటర్ ఫర్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ సహకారంతో "3డీ ప్రింటింగ్ మరియు డిజైన్" అనే అంశంపై వారం రోజుల పాటు జరిగే ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఈరోజు వైభవంగా ప్రారంభమైంది. అధ్యాపకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

**సాంకేతిక విప్లవానికి 3డీ ప్రింటింగ్ నాంది: వైస్ ఛాన్సలర్**

కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ.ఏ.గోవర్ధన్ మాట్లాడుతూ, "నేటి పారిశ్రామిక యుగంలో 3డీ ప్రింటింగ్ (అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్) ఒక గేమ్ ఛేంజర్. కేవలం పరిశ్రమలకే కాకుండా వైద్యం,ఏరోస్పేస్, నిర్మాణ సంస్థలు మొదలైన రంగాలలో ఇది విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. మన అధ్యాపకులు ఈ సాంకేతికతలో నైపుణ్యం సాధించి, విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయాలి" అని పిలుపునిచ్చారు.

**పరిశ్రమ - విద్యాసంస్థల అనుసంధానం అవసరం: పరిపాలనాధికారి**

విశ్వవిద్యాలయ పరిపాలనాధికారి ప్రొ.ఇ. మురళీ దర్శన్ మాట్లాడుతూ, ఎన్.సి.ఎ.ఎం. వంటి జాతీయ స్థాయి సంస్థలతో కలిసి పని చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా ల్యాబ్ నాలెడ్జ్ కాస్తా ప్రాక్టికల్ అప్లికేషన్‌గా మారుతుందని, ఇది విద్యార్థుల ప్లేస్‌మెంట్లకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నేషనల్ సెంటర్ ఫర్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రతినిధులు, నిపుణులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రొ.ఎల్. శివరామకృష్ణ మాట్లాడుతూ, "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు డిమాండ్ పెరుగుతోంది. ఈ వారం రోజుల శిక్షణలో డిజైన్ సాఫ్ట్‌వేర్, మెటీరియల్ సైన్స్ మరియు 3డీ ప్రింటర్‌ల పనితీరుపై లోతైన శిక్షణ ఇస్తాం. కేవలం థియరీ మాత్రమే కాకుండా హ్యాండ్స్-ఆన్ ఎక్స్‌పీరియన్స్ అందించడమే మా లక్ష్యం" అని వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్.సి.ఎ.ఎం.



స్కిల్లింగ్ ఇంక్యుబేషన్ మేనేజర్ డాక్టర్ జి.శ్వేత మాట్లాడుతూ, "అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ అనేది కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాదు, అది ఒక పారిశ్రామిక విప్లవం. అధ్యాపకులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా విద్యార్థులలో నూతన ఆవిష్కరణలకు బాటలు వేయవచ్చు. ఈ శిక్షణలో భాగంగా డిజైన్ నుండి ప్రింటింగ్ వరకు ప్రతి దశలోనూ నైపుణ్యం సాధించేలా ఫాకల్టీకి శిక్షణ ఇస్తాం. పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేయడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ కార్యక్రమంలో సింప్లీ ఫోర్జ్ క్రియేషన్ హె.డ్ డా. హనుమాన్ నాయక్, మెకానికల్ విభగాధిపతి చరణ్ రెడ్డి, కోఆర్డినేటర్ డా.పి.వి.చంద్రశేఖరరావు, కో-కోఆర్డినేటర్ డా.జి.నాగరాజు,అసోసియేట్ డీన్లు డా. ఎస్. విఠల్,ఎస్. శేఖర్, డా.కె.మహేశ్, అధ్యాపకులు కె.శ్రీదేవి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లా బాసర మండలం కేంద్రంలోని ఆర్జీయుకేటిలో నేషనల్ సెంటర్ ఫర్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ సహకారంతో "3డీ ప్రింటింగ్ మరియు డిజైన్" అనే అంశంపై వారం రోజుల పాటు జరిగే ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఈరోజు వైభవంగా ప్రారంభమైంది. అధ్యాపకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

**సాంకేతిక విప్లవానికి 3డీ ప్రింటింగ్ నాంది: వైస్ ఛాన్సలర్**

కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ.ఏ.గోవర్ధన్ మాట్లాడుతూ, "నేటి పారిశ్రామిక యుగంలో 3డీ ప్రింటింగ్ (అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్) ఒక గేమ్ ఛేంజర్. కేవలం పరిశ్రమలకే కాకుండా వైద్యం,ఏరోస్పేస్, నిర్మాణ సంస్థలు మొదలైన రంగాలలో ఇది విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. మన అధ్యాపకులు ఈ సాంకేతికతలో నైపుణ్యం సాధించి, విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయాలి" అని పిలుపునిచ్చారు.

**పరిశ్రమ - విద్యాసంస్థల అనుసంధానం అవసరం: పరిపాలనాధికారి**

విశ్వవిద్యాలయ పరిపాలనాధికారి ప్రొ.ఇ. మురళీ దర్శన్ మాట్లాడుతూ, ఎన్.సి.ఎ.ఎం. వంటి జాతీయ స్థాయి సంస్థలతో కలిసి పని చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా ల్యాబ్ నాలెడ్జ్ కాస్తా ప్రాక్టికల్ అప్లికేషన్‌గా మారుతుందని, ఇది విద్యార్థుల ప్లేస్‌మెంట్లకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నేషనల్ సెంటర్ ఫర్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రతినిధులు, నిపుణులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రొ.ఎల్. శివరామకృష్ణ మాట్లాడుతూ, "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు డిమాండ్ పెరుగుతోంది. ఈ వారం రోజుల శిక్షణలో డిజైన్ సాఫ్ట్‌వేర్, మెటీరియల్ సైన్స్ మరియు 3డీ ప్రింటర్‌ల పనితీరుపై లోతైన శిక్షణ ఇస్తాం. కేవలం థియరీ మాత్రమే కాకుండా హ్యాండ్స్-ఆన్ ఎక్స్‌పీరియన్స్ అందించడమే మా లక్ష్యం" అని వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్.సి.ఎ.ఎం. స్కిల్లింగ్ ఇంక్యుబేషన్ మేనేజర్ డాక్టర్ జి.శ్వేత మాట్లాడుతూ, "అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ అనేది కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాదు, అది ఒక పారిశ్రామిక విప్లవం. అధ్యాపకులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా విద్యార్థులలో నూతన ఆవిష్కరణలకు బాటలు వేయవచ్చు. ఈ శిక్షణలో భాగంగా డిజైన్ నుండి ప్రింటింగ్ వరకు ప్రతి దశలోనూ నైపుణ్యం సాధించేలా ఫాకల్టీకి శిక్షణ ఇస్తాం. పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేయడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ కార్యక్రమంలో సింప్లీ ఫోర్జ్ క్రియేషన్ హె.డ్ డా. హనుమాన్ నాయక్, మెకానికల్ విభగాధిపతి చరణ్ రెడ్డి, కోఆర్డినేటర్ డా.పి.వి.చంద్రశేఖరరావు, కో-కోఆర్డినేటర్ డా.జి.నాగరాజు,అసోసియేట్ డీన్లు డా. ఎస్. విఠల్,ఎస్. శేఖర్,డా.కె.మహేశ్, అధ్యాపకులు కె.శ్రీదేవి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా చిన్న పాపని కుమార్ గౌడ్



## వైస్ చైర్మన్‌గా చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ఎంపిక

## గుమ్మడిదల మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తాం

**గుమ్మడిదల వజ్ర భారతి న్యూస్, ఫిబ్రవరి 16 డా. ఏర్పుల శ్రీనివాస్):** గుమ్మడిదల పురపాలక చరిత్రలో నూతన అధ్యాయం మొదలైంది. సోమవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, గుమ్మడిదల మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా చిన్న పాపని కుమార్ గౌడ్ ఘన విజయం సాధించి ఎన్నికయ్యారు. అదేవిధంగా, మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్‌గా చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ చారిత్రాత్మక ఘట్టం స్థానిక ప్రజల్లో రాజకీయ వర్గాల్లో అమితమైన ఉత్సాహాన్ని నింపింది.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎన్నికల అధికారులు ఈ ప్రక్రియను పూర్తి చేశారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు గ్రామ పంచాయతీగా ఉన్న గుమ్మడిదల, నేడు మున్సిపాలిటీగా రూపాంతరం చెంది తన తొలి పాలకవర్గాన్ని ఎన్నుకోవడం పట్టణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.

**పారదర్శక పాలనే నా లక్ష్యం: చైర్మన్ కుమార్ గౌడ్**

"ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకమైన పాలన అందిస్తాను. గుమ్మడిదల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన కర్తవ్యం." అని చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ఆయన తన ప్రణాళికను వివరించారు. ముఖ్యంగా మౌలిక వసతుల మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. తాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించడం 'స్వచ్ఛ గుమ్మడిదల' పేరుతో స్వచ్ఛత కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

**మహిళా సాధికారతకు ప్రాధాన్యం: వైస్ చైర్మన్ సంధ్య**

వైస్ చైర్మన్‌గా ఎన్నికైన చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పట్టణాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెంచేలా, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి గల్లీలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

**ఆదర్శ పట్టణం దిశగా ముందడుగు**

పరిశ్రమలు వ్యవసాయం మేళవించిన పటాన్చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మున్సిపాలిటీకి ఈ నూతన పాలకవర్గం దిశానిర్దేశం చేయనుంది. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల నేతృత్వంలో పట్టణం మరింత పురోగతి సాధించి, రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా నిలవాలని స్థానిక ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. మొదటి పాలకవర్గంగా వీరు వేసే అడుగులు గుమ్మడిదల భవిష్యత్తుకు ఎంతో కీలకం కానున్నాయి.

# జిన్నారం మున్సిపల్‌లో బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం



ఎన్నికల ఇంచార్జ్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ ను ఆత్మీయంగా అభినందించిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు

**హైదరాబాద్ వజ్రభారతి న్యూస్ ఫిబ్రవరి 16 తెలంగాణ రాష్ట్ర బ్యూరో:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి తో పాటు ఐదు మున్సిపాలిటీలకు చెందిన ఇన్చార్జిలు అయిన మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ కోలన్ బాల్ రెడ్డి, తొంట అంజయ్య యాదవ్ కలిసి తన్నీరు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఐదు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేసి విజయాన్ని సాధించడంలో శ్రమించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నిబద్ధతతో కృషి చేసిన ప్రతి ఒక్కరికి మాజీ మంత్రివర్యులు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం సమష్టిగా పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, మిరాజ్ ఖాన్,చిన్న, శ్రీనివాస్ రెడ్డి,రాకేష్,నరేష్, వెంకట రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతూ ప్రజాసేవలో మరింత కృషి చేయాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

# ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా

## బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్ ల గైర్హాజరే కారణం.. ఉత్కంఠగా మారిన ఎన్నిక ప్రక్రియ




**ఖానాపూర్ వజ్రభారతి న్యూస్ 16 ఫిబ్రవరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఉత్కంఠంగా మారాయి. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం సోమవారం అధికారులు పోలీస్ బందోబస్త్ తో ఏర్పాట్లు చేశారు. సోమవారం పదకొండు గంటలకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉండగా మధ్యాహ్నం 1:30 వరకు కౌన్సిలర్లు పూర్తిస్థాయిలో ఎన్నికల కేంద్రానికి రాలేకపోయారు. ఫోరమ్ లేకపోవడంతో రేపటికి చైర్మన్ ఎన్నిక వాయిదా వేస్తున్నట్టు స్పెషల్ ఆఫీసర్, ముఖ్య ప్రణాళిక అధికారి వెల్లడించారు . కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి తో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ ఎన్నికల కేంద్రంలోకి వెళ్లారు. హాజరైన కాంగ్రెస్ అభ్యర్థులు, కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్ ఎన్నికకు 1/3 సభ్యుల హాజరు తప్పనిసరి. అయితే బీఆర్ఎస్ కి చెందిన నలుగురు, బీజేపీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు క్యాంపుల నుంచి ఎన్నికల కేంద్రానికి రాలేకపోయారు. నూతనంగా ఎన్నికైన సదరు కౌన్సిలర్లు ఎన్నిక కేంద్రానికి రాకపోవడంతో ఖానాపూర్ మున్సిపాలిటి చైర్మన్ ఎన్నికల రసవత్తరంగా మారింది. కాంగ్రెస్ పార్టీని ఓడించే ఆలోచనతో బీఆర్ఎస్, బీజేపీలో ఒకటయ్యాయి. అయితే చైర్మన్ పదవి విషయంలో ఈ రెండు పార్టీల నడుమ సమన్వయం కుదరకపోవడంతో సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు నూతన ఎన్నికైన బీజేపీ, బీఆర్ఎస్ (అభ్యర్థులు )కౌన్సిలర్లు హాజరు కాలేకపోయారు. మధ్యాహ్నం ఒకటిన్నర వరకు మున్సిపల్ ఎన్నికల కేంద్రానికి రాకపోవడంతో అధికారులు చైర్మన్ ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

Printed, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
Printed at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU